TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్ర ... లంగాణ

సంపుటి ... సంచిక : 140 | ఎడిటర్ : ఎం. రమేష్ | శనివారం, ఏప్రిల్ 20, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-





# రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తాం

### కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ 22వ వార్డు ఆరోరా నగర్‌లో టీజీ భరత్ భరోసా యాత్ర



**కర్నూలు, ఏప్రిల్ 19 (పీపుల్స్ మోటివేషన్):-**

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని 22వ వార్డు ఆరోరా నగర్‌లో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి పెద్దలు, మహిళలు, యువతను కలిసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. కర్నూల్‌లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలన్నింటిని దగ్గర నుంచి చూసిన అనుభవంతో తాను ఆరు గ్యారెంటీలు రూపొందించినట్లు టీజీ భరత్ తెలిపారు. ఐదేళ్లలో ఈ 6 గ్యారెంటీలు అమలు చేసి కర్నూలు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తానన్నారు. ప్రతి వీధికి తాగునీటిని తీసుకొచ్చి ప్రజల దాహాన్ని తీరుస్తానని.. తాగునీటి సమస్యలు చెప్పిన మహిళలకు ఆయన హామీ ఇచ్చారు. ఇక యువత భవిష్యత్తును బాగు చేసేందుకు కర్నూలుకు పరిశ్రమలు తీసుకొస్తానని యువతతో చెప్పారు. ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లకుండా స్థానికంగా ఉద్యోగాలు కల్పించేందుకు చొరవ తీసుకుంటానన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి మెగా జాబ్ మేళా నిర్వహిస్తానని టీజీ భరత్ హామీ ఇచ్చారు. ఈ ఐదేళ్లలో రాష్ట్రం ఎంతో వెనుకబడిపోయిందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తారని టీజీ భరత్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లు తెలుగుదేశం పార్టీకి వేసి గెలిపించాలన్నారు. కర్నూలు నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా తాను ముందుండి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ సమస్యలు, అర్హులకు పింఛన్లు అందకపోవడం ఇలా నగరంలో ఏ వీధికి వెళ్లినా సమస్యలు ఉన్నాయన్నారు. తనను గెలిపిస్తే వీటన్నింటిని తప్పకుండా పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంఛార్జి అర్షద్, టీడీపీ నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, వార్డు ఇంఛార్జి శ్రీధర్, సీనియర్ నాయకులు మోయిన్ బాష, బూత్ ఇంఛార్జీలు సూర్య ప్రకాష్, దీపిక, వంశీ, విష్ణు, సాయి, చైతన్య గీత, వనిత కుమారి, రంగనాథ్, కళ్యాణ్, చంద్రశేఖర్, బాలు, ఈశ్వర్, మల్లిఖార్జున, షణ్ముక క్రిష్ణ, జగదీష్, పుష్పావతి, నాగేశ్వరరావు, గోపి, నితిన్, శ్రీనివాస్, బాస్కర్, హరిక్రిష్ణ, హమీద్, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో చేరిన నందికొట్కూరు ఎమ్మెల్యే సోదరుడు తోగూరు రాజశేఖర్

**కర్నూలు, ఏప్రిల్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**



నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ సోదరుడు తోగూరు రాజశేఖర్ తెలుగుదేశం పార్టీలో చేరారు. నగరంలోని 48వ వార్డులో వైసీపీ సీనియర్ నాయకుడైన ఈయన కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టి.జి భరత్ ఈయనకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తోగూరు రాజశేఖర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందన్న నమ్మకంతో పార్టీలో చేరినట్లు చెప్పారు. కర్నూల్లో టి.జి భరత్ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దేవా, స్వామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురంలో బాలకృష్ణ నామినేషన్

- భారీగా తరలివచ్చిన అభిమానులు

7



## నామినేషన్లు వేసిన ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు

- రాజమండ్రిలో పురందేశ్వరి..కుప్పంలో భువనేశ్వరి
- హిందూపురంలో నటుడు బాలకృష్ణ నామినేషన్లు
- బాలయ్య ఆస్తి విలువ 81.63 కోట్లుగా ప్రకటన
- అందులో 9 కోట్ల 9లక్షల 22వేల అప్పు ఉన్నట్లు అఫిడవిట్

7



# కేసుల భయంతో హోదా తాకట్టు

### జగన్ తీరుపై షర్మిల మండిపాటు

**కర్నూలు, ఏప్రిల్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**

అధికారం రాక ముందు హోదా గురించి మాట్లాడిన జగన్.. ఆ తర్వాత విషయం మరచిపోయాడని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. బీజేపీ మెడలు వంచి హోదా తెస్తాం అని చెప్పాడని గుర్తుచేశారు. సీఎం వైఎస్ జగన్ పై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. అధికారం రాగానే కేసుల భయంతో బీజేపీకి భయపడి ఒక్కసారి కూడా హోదా గురించి మాట్లాడలేదని మండిపడ్డారు. ఒకవేళ రాష్ట్రానికి హోదా వచ్చి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని స్పష్టం చేశారు. నియోజకవర్గానికి 100 పరిశ్రమలు వచ్చేవని వివరించారు. ప్రత్యేక హోదా అనేది రాష్ట్రానికి సంజీవని అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా ఆదోని బహిరంగ సభలో షర్మిల మాట్లాడారు.




## ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ

10th / INTER-ALL GROUPS (EM/TM)

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

A.P. OPEN SCHOOL SOCIETY

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# రైతాంగ సమస్యలపై స్పష్టత లేని పార్టీలు !

తొలిదశ ఎన్నికలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. అయితే సమస్యలపై చర్చించాల్సిన నేతలు పరస్పర విమర్శలతో ప్రజలను మభ్య పెటటే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రధానంగా దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల విషయంలో అధికార బిజెపి, కాంగ్రెస్ తదితర పార్టీలు కప్పదాటు వ్యవహారంతో ఉన్నాయి. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిజెపి కూడా మసిపూసి మారేడుకాయ చేస్తోంది. పదేళ్ల బిజెపి పాలనలో ఉన్న సమస్యలను చర్చించకుండా సెంటిమెంట్ రాజకీయాలకు పాల్పడుతోంది. విపక్ష కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా దేశం కోసం స్పష్టమైన విధానాలో ముందుకు రావడం లేదు. ఎంతసేపు మోడీని విమర్శించడం తప్ప మరో ఎజెండా లేకుండా పోయింది. 75 ఏళ్ల స్వాతంత్ర్యం తరవాత కూడా మనం ఎక్కడ, ఎందుకు వెనకబడ్డామో చర్చించడం లేదు. కేవలం అధికారం కోసం తాయిలాలు ప్రకటించడం, ప్రజలను మభ్య పెట్టడం, డబ్బుల పందేరం చేయడం, నగదు బదలీ పథకాలను చేపట్టడం ద్వారా దేశ, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోంది. దీని గురించి ఏ రాజకీయ నాయకుడికి కూడా చీమకుట్టి నట్లుగా లేదు. విద్య,వైద్యం అందని ద్రాక్షగా మారింది. ధరలు మోత మోగిస్తున్నాయి. ఇలాంటి సందర్భంలో సార్వత్రిక ఎన్నికల్లో చర్చ చేయడం లేదు. భారతీయ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయమే అత్యంత కీలకం. వ్యవసాయంలో ఎగుమతి,దిగుమతుల విధాన సరిగా లేదన్న వాదన ఉంది. ఇబ్బడిముబ్బడిగా దిగుమతు లుకూడా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. దేశంలో పండుతున్న పంటలకు డిమాండ్ ఉన్నా సమగ్ర ఎగుమతుల విధానం లేకపోవడం..పంటలను సకాలంలొ కొనుగోలు చేసేలా పటిష్ట విధానం నేటికీ లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కోతలు మొదలయ్యిన దగ్గర నుంచి అన్నదాతల కష్టాలు మొదలవుతున్నాయి. పంటలు రాగానే అమ్మడం కోసం రైతులు పడుతున్న యాతన అంతాఇంతా కాదు. మన దేశం నుంచి ఎగుమతి చేసే విధానం రావాలని, దేశాన్ని పంట కాలనీలుగా విభజించాలని, పంటల మార్పిడి విధానం పాటించాలని, జాతీయ అంశంగా వ్యవసాయాన్ని ముందుకు తసీఉకుని వెళ్లాలని నిపుణులు, మేధావులు సూచిస్తున్నారు. వ్యవసాయం, నీటి వినియోగంపై బాగా మాట్లాడుతున్న నేతలకు దీనిపై స్పష్టమైన విధానం లేకపోవడం వల్ల 75 ఏళ్ల స్వాతంత్ర్యంలో కూడా ఇంకా సాగునీటికి, విద్యుత్‌కు, పంటల ఉత్పత్తి, ఎగుమతులకు సంబంధించి సమస్యలు ఎదర్కోవాల్సి వస్తోంది. దేశంలో 70 వేల టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. అయినా ముప్పావు నీళ్లు ఏటా సముద్రంలో కలిసి పోతున్నాయి. 40 కోట్ల ఎకరాలు సాగవుతున్నాయని అనుకున్నా.. ఇంకా 30 వేల టీఎంసీల నీరు మిగులు ఉంటుంది. ఈ విషయాలు ఎవరు చెప్పినా ప్రధాని మోదీ పట్టించు కోవడం లేదని అర్థం అవుతోంది. మీడియా వార్తలకు ప్రాధాన్యం లేకుండా పోయింది. సలహాలను తీసుకునే స్థితిలో మోడీ లేరు. బీజేపీ ఏకపక్ష..నిరంకుశ రాజకీయాల కారణంగా వ్యవసయా రంగం పురోగమించడం లేదన్నది ముమ్మాటికి నిజం. జాతీయ వ్యవసాయ విధానం అమలయితేనే .. రైతులు కష్టాల నుంచి గట్టెక్కుతారు. బీజేపీ ఇప్పటికే 'ఒకే దేశం.. ఒకే విధానం' పేరిట అడుగులు వేస్తోంది. అయితే ఒకే దేశంలో వ్యయసాయం మాత్రం ఒక్కలా లేదు. అనేక కష్టనష్టాలు ఉన్నాయి. ఇవేవీ చర్చించడం లేదు. బిజెపి విధానాలను వ్యతిరేకించే పార్టీలతో పాటు సమస్యలను ఎదుర్కొంటున్న రైతులను కూడా సమీకరించడం ద్వారా సమస్యలను ఎజెండగా చేయడంలో అందరూ విఫంల అయ్యారు. రైతులను చైతన్యం చేయాలి. ఎగుమతిదిగుమతులపై స్పష్టమైన విధానం ప్రకటించాలి. సమాజంలో అట్టడుగున ఉన్న దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనవర్గాలవారు ఇతర కులాలతో పాటు సమానంగా అభివృద్ధి కావడం లక్ష్యంగా ముందుకు సాగాలి. ఇదంతా కూడా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తేనే సాధ్యం అవుతుంది. అది కేవలం వ్యవసాయాభివృద్ధి ద్వారా మాత్రమే సాకారం కాగలదు. అంటరాని తనం, కుల వివక్ష అంతం కావాలంటే గ్రామాలు ఆర్థికంగా బలపడాలి. ప్రతి ఒక్కరికి చేతినిండా పనిదొరకాలి.రాయితీలు కల్పించడం మాత్రమే పరిష్కారం కాదు. శ్రామికులకు, ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడం లేదు. వారి కష్టఫలితం వారికి దక్కితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అదే విధంగా కార్మికు లకు కనీస వేతనం 18వేలు చెల్లించడం తోపాటు, కార్మిక చట్టాలను పటిష్టపర్చడం అవసరం.అప్పుడో ఇప్పుడో నష్ట పరిహారం లేదా సబ్సిడీ ఇవ్వడం కాకుండా పంట పండించడానికి చేసిన ఖర్చుకు 50 శాతం అదనంగా ధర రైతుకు చెల్లించేలా చట్టం చేయాలి. కౌలురైతులు, ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలపట్ల ప్రత్యామ్నాయ కార్యక్రమం స్పష్టమైన డిమాండ్లు రూపొందించాలి. బిజెపి లాంటి రాజకీయ పార్టీ స్పష్టమైన విధానం ప్రకటించడంలో విఫలం అయ్యింది. ఇందుకు రైతుల ఆందోళనలే కారణంగా చెప్పుకోవాలి. సమస్యలపై స్పష్టమైన విధానం ప్రకటించకపోవడానికి మోడీ ఒంటెద్దు పోకడలే కారణం. విమర్శలను సహించడం లేదు. సలహాలు స్వీకరించడం లేదు. దీంతో దేశంలో ప్రధాన రంగాలు కుదేలవుతున్నాయి. ఈ అంశాలను చర్చించి ముందుకు వెళ్లే సాహసం మోడీ చేస్తారన్న గ్యారెంటీ కూడా కనిపించడం లేదు. విపక్షాలు కూడా దేశం కోసం స్పష్టమైన విధానాలతో ముందుకు రావడం లేదు. ప్రజలను కదిలించగలిగే కార్యక్రమాలను వారు చేపట్టలేకపోతున్నారు. ఈ క్రమంలో ఈ ఎన్నికల్లో మరోమారు ప్రజలు ఓడిపోక తప్పదు.

## తనకోపమె తన శత్రువు ! (ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్):**

కోపాన్ని మనసు నుంచి తొలగించుకొనేందుకు మనిషికి నిరంతర సాధన అవసరం. వసిష్ఠుడి మీద కోపంతో విశ్వామిత్రుడు ఘోర తపస్సు చేశాడు. పరమశివుడు ప్రత్యక్షం కాగా ధనుర్వేద రహస్యాలను బోధించమని కోరతాడు. శివుడు అంగీకరించి అన్ని అస్త్ర విద్యలను సిద్ధింప జేస్తాడు. ఆ అస్త్రాలను వసిష్ఠుడిపై ప్రయోగించగా ఆయన తన తపశ్శక్తితో వాటిని నిలువరిస్తాడు. క్షత్రియుడిగా ఉండి బ్రహ్మర్షిని జయించడం కష్టమని విశ్వామిత్రుడు తెలుసుకుంటాడు. బ్రహ్మర్షిగా మారడానికి దీర్ఘకాలం తపోదీక్ష వహిస్తాడు. బ్రహ్మ ప్రత్యక్షమై బ్రహ్మర్షిత్వాన్ని పొందావని చెప్పినా అతడిలో పూర్తిగా సంతోషం కలగదు. వసిష్ఠుడితో 'బ్రహ్మర్షీ!' అని పిలిపించుకోవాలని ఉందన్న కోరికను తెలియజేస్తాడు. వసిష్ఠుడు అలాగేనని పలుకుతాడు. అయితే ఆయన పూర్తిగా క్రోధాన్ని విడిచిపెట్టాడో లేదో తెలుసుకోవాలనే ఉద్దేశంతో విశ్వామిత్రుడు తనవద్దకు వస్తేనే బ్రహ్మర్షీ అని పిలుస్తానని చెబుతాడు. విశ్వామిత్రుడు వసిష్ఠుడి వద్దకు వెళ్లగా ఎందుకు వచ్చావంటూ ప్రశ్నించి దూరంగా పొమ్మంటాడు. ఆయన వెళ్లబోతుండగా మరలా రమ్మంటాడు. ఇలా పదేపదే చేసినా విశ్వామిత్రుడి ముఖంలో ప్రశాంతత చెదరకపోయేసరికి నిజంగానే బ్రహ్మర్షివయ్యావంటూ అభినందిస్తాడు.

# రేపు టిడిపి అభ్యర్థులకు బి ఫారాల అందచేత

- **నేడు బాబు జన్మదినం సందర్భగా నెల్లూరులో మకాం**
- **కొన్ని సీట్లలో మార్పులతో పెరుగుతున్న అసంతృప్తులు**

**అమరావతి,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్) :**

టీడీపీ నాయకత్వం తమ అభ్యర్థులకు బీ ఫారాలను ఈ నెల ఆదివారం పంపిణీ చేయనుంది. తమ అసెంబ్లీ, లోక్‌సభ అభ్యర్థులను ఆ రోజున కేంద్ర కార్యాలయానికి పిలిపించి ఇవ్వాలని నిర్ణయించారు. అదే రోజు వారితో ప్రమాణ స్వీకార కార్యక్రమం కూడా నిర్వహిస్తారు. కాగా.. శనివారం చంద్రబాబు పుట్టినరోజు. ఆయన ఆ రోజు నెల్లూరు జిల్లాలో ప్రజా గళం సభల్లో పాల్గొననున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. సర్వేపల్లి, ఆత్మకూరు, గూడూరు నియోజకవర్గాల్లో ఆయన సభలు ఉంటాయని అంటున్నారు. ఇప్పటివరకూ రోజుకు రెండు సభలు పెడుతున్నారు. ఆ రోజు మాత్రం మూడు పెట్టే ఆలోచన నడుస్తోంది. పోలింగ్ ముగిసేలోపు అసెంబ్లీ అభ్యర్థులు తమ పరిధిలోని ప్రతిఇంటికీ కనీసం నాలుగుసార్లు వెళ్లాలని చంద్రబాబు నిర్దేశిరచారు. పార్టీ ఇచ్చిన హామీలను వారికి వివరించాలని పార్టీ జోనల్ ఇన్‌చార్జులతో భేటీలో ఆదేశించారు. 'అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లేలా చూడాల్సిన బాధ్యత మీది. జనసేన, బీజేపీ పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు, కార్యకర్తలు పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలి. అవి మన సొంత నియోజకవర్గాలుగా భావించి ఆ అభ్యర్థులను గెలిపించి తీసుకురావాలి. ఎక్కడైనా ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురండి. ఈనెల రోజులూ పార్టీ పర్యవేక్షక యంత్రాంగం 24 నాలుగు గంటలూ పనిచేయాలని నిర్దేశించారు. ఇకపోతే పొత్తుల కారణంగా టిడిపిలో అందరికీ సర్దుబాట్లు కష్టంగా మారయి. గతంలో ప్రకటించిన వారిలో నలుగురు అసెంబ్లీ అభ్యర్థులను తెలుగుదేశం పార్టీ మార్చింది. తాజా మార్పుల ప్రకారం నరసాపురం సిటింగ్ ఎంపీ కనుమూరి రఘురామకృష్ణంరాజు అదే జిల్లా పరిధిలోని ఉండి అసెంబ్లీ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీచేయనున్నారు. ఆ ఎంపీ స్థానం పొత్తులో బీజేపీకి వెళ్లింది. రఘురామ కోసం ఆ సీటును తమకివ్వాలని చంద్రబాబు కోరినా బీజేపీ నాయకత్వం సమ్మతించలేదు. తమ అభ్యర్థి శ్రీనివాస వర్మకు గురువారం బీ-ఫాం కూడా అందజేసింది. దీంతో రఘురామను ఉండి అసెంబ్లీ స్థానంలో పోటీ చేయించాలని చంద్రబాబు నిర్ణయించారు. అక్కడ టీడీపీ తమ అభ్యర్థిగా సిటింగ్ ఎమ్మెల్యే మంతెన రామరాజును ఇదివరకే ప్రకటించింది. ఆయనకు నచ్చజెప్పి పోటీ నుంచి విరమింపజేసే బాధ్యతను చంద్రబాబు తమ పార్టీ నేతలకు అప్పగించారు. ఈ క్రమంలో రామరాజును పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమించాలని నిర్ణయించారు. అనకాపల్లి జిల్లాలోని మాడుగులలో కూడా టీడీపీ తమ అభ్యర్థిని మార్చింది. ఇక్కడ అంతకు ముందు ప్రవాసాంధ్రుడు పైలా ప్రసాదరావుకు సీటిచ్చారు. కానీ ఆయన క్షేత్ర స్థాయిలో ప్రచారంలో వెనుకబడ్డారని అధినాయకత్వానికి నివేదికలు అందాయి. దీంతో ఆయన్ను మార్చి సీనియర్ నేత, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిని అభ్యర్థిగా ఎంపిక చేశారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిర(ఎస్సీ)లో ప్రస్తుత అభ్యర్థి అనిల్ కుమార్‌ను మార్చాలని నిర్ణయించారు. ఆయన అభ్యర్థిత్వాన్ని మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి వర్గం గట్టిగా వ్యతిరేకిస్తోంది. ఈ సీటును పార్టీ దళిత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజుకు ఇవ్వనున్నారు. ఈయనది అనంతపురం జిల్లాయే. ఈయన్ను తొలుత బాపట్ల (ఎస్సీ) లోక్‌సభ అభ్యర్థిగా ప్రకటించాలనుకున్నా.. కుదరలేదు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె అభ్యర్థి జయచంద్రారెడ్డిని కూడా మార్చబోతున్నారు. ఆయన ప్రచార రంగంలో వెనుకబడిపోయారు. పైగా ప్రత్యర్థి శిబిరంతో ఆయనకు వ్యాపార సంబంధాలున్నాయన్న ప్రచారం విస్తృతంగా జరిగింది. దీంతో అభ్యర్థిని మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యామ్నాయంగా మదనపల్లె మాజీ ఎమ్మెల్యే దొమ్మాలపాటి రమేశ్ సతీమణి సరళారెడ్డి, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్, చిప్ తయారీ బహుళ జాతి సంస్థలో ఉన్నత స్థాయిలో పనిచేస్తున్న కొండా నరేంద్ర పేర్లు వినిపిస్తున్నాయి. ఇకపోతే ఏలూరు జిల్లా దెందులూరు అసెంబ్లీ స్థానంపై ఉత్కంఠ నెలకొంది. తమకు ఇచ్చిన అనపర్తి సీటును టీడీపీకి తిరిగి ఇవ్వాలంటే తమకు దెందులూరు ఇవ్వాలని బీజేపీ నాయకత్వం షరతు విధించింది. అయితే ఇక్కడ టీడీపీ ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. బీజేపీ ఒత్తిడితో ప్రభాకర్‌కు నచ్చజెప్పడానికి టీడీపీ నాయకత్వం పార్టీ నేతలను ఆయన వద్దకు పంపింది. కానీ ఆయన తప్పుకోవడానికి ఇష్టపడలేదు. అక్కడి పార్టీ నేతలు కూడా ఆయనకే గట్టిగా మద్దతిస్తున్నారు. ఏలూరు లోక్‌సభ అభ్యర్థి పుట్టా మహేశ్ యాదవ్ సైతం చింతమనేనిని మార్చడాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇంకో 3-4 స్థానాల్లో మార్పులు చేయాలని టీడీపీ నాయకత్వం యోచిస్తోంది. కడప జిల్లా కమలాపురం, తిరుపతి జిల్లా వెంకటగిరిలో పార్టీ ఇన్‌చార్జులకు బదులు వారి పిల్లలకు టికెట్లు ఇచ్చారు. ఈ రెండు చోట్లా తిరిగి వారి తండ్రులకే ఇస్తే బాగుంటుందని సూచనలు వచ్చాయి. మార్పులు ఏవైనా ఉంటే శనివారం నాటికి స్పష్టత వస్తుందని టీడీపీ వర్గాలు తెలిపాయి.

# నిప్పుల కొలిమిలా రాష్ట్రం

- **మండుటెండలతో జనం బెంబేలు**
- **అక్కడక్కడా జల్లులు కురిసినా తగ్గని వేడిమి**

**హైదరాబాద్,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. ఉదయం 8 గంటల నుంచే వేడి ఎక్కువవుతోంది. అక్కడక్కడా జల్లులు పడ్డా, అకాల వర్షాలతో తాత్కాలిక ఉపశమనం కలిగినా ఎండవేడిమి మాత్రం తగ్గడం లేదు. కొన్నిచోట్ల మబ్బులు పట్టినా వేడిమి తగ్గడం లేదు. రాష్ట్రంలో వడదెబ్బకు గురై పలువురు మృత్యువాత పడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం రామారావుపల్లిలో మట్కం గంగారాం (42), కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ లో పూదరి కనకయ్య (70), కుమురం భీం జిల్లా కౌటాల మండలం జనగాంలో వేలాది మధుకర్ (24), జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో కావలి వెంకటమ్మ (60), ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం దస్నాపూర్ పంచాయతీ దస్నాపూర్ గూడలో కరాడే విష్ణు (45) వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయారు. అలాగే, మహబూబ్ నగర్ జిల్లా కోయిల్ కొండ మండలం నల్లవెల్లి గ్రామానికి చెందిన కావలి నీలకంఠం (32) పిడుగుపాటుతో మృతి చెందారు. అన్ని జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 21న గద్వాల, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, వనపర్తి జిల్లాల్లో.. ఈ నెల 22న ఈ జిల్లాలతో పాటు హైదరాబాద్, కామారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, సిరిసిల్ల, పెద్దపల్లి, నిజామాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో 40 డిగ్రీల లోపు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 20, 21 తేదీల్లో పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అటు, ఏపీలోనూ వడగాల్పులు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. సాధారణం కంటే 3 - 6 డిగ్రీల అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

రానున్న 2 రోజుల్లో ఉష్ణోగ్రతలు, వడగాల్పులు మరింత తీవ్రం కానున్నాయి. అదే సమయంలో ద్రోణి ప్రభావంతో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. గురువారం అత్యధికంగా అల్లూరి జిల్లా ఎర్రంపేట, పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడల్లో 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత రికా÷-డంల్ల÷ంది. శుక్రవారం 91 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 245 మండలాల్లో వడగాల్పులు వీయనున్నాయి. శనివారం 29 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 215 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశాలున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఇకపోతే 6 జిల్లాల్లో రికార్డు స్థాయిలో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం, మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలాల్లో 45.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏప్రిల్ నెలకు సంబంధించి గత పదేళ్లలో ఇదే అధిక ఉష్ణోగ్రత కావడం గమనార్హం. నల్గొండ, ఆదిలాబాద్ జిల్లాలను మినహాయిస్తే మిగిలిన జిల్లాల్లో ఏప్రిల్ నెలలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు తాకడం కూడా ఇదే మొదటిసారి. అటు, 5 జిల్లాల్లో 44.9 డిగ్రీలు, 4 జిల్లాల్లో 44.8 డిగ్రీలు నమోదయ్యాయి. సగటున 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ మేర అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా ప్రజలు అల్లాడుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే మేలో పరిస్థితి ఏంటనే ఆందోళన వ్యక్తం అవుతోంది. గురువారం 6 జిల్లాల్లోని 17 మండలాల్లో వడగాలులు వీచాయి. సూర్యాపేట జిల్లా మఠంపల్లి, పాలకేడు, నూతన్ కల్, మునగాల, నల్గొండ జిల్లా అనుముల హాలియా, నాంపల్లి, తిరుమలగిరి (సాగర్), భద్రాద్రి జిల్లా సుజాతనగర్, కొత్తగూడెం, చంద్రుగొండ, వరంగల్ లోని ఖిల్లా వరంగల్, దుగ్గొండి, చెన్నారావుపేట, సిద్ధిపేట జిల్లాలోని ధూల్ మిట్ట, సిద్ధిపేట పట్టణం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చేర్యాల, రేగొండ మండలాల్లో వడగాలులు వీచాయి. వడగాలులు, అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వృద్ధులు, చిన్నారులు అవసరమైతేనే బయటకు రావాలని రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం హెచ్చరించింది. వడదెబ్బకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అత్యవసరం అయితేనే బయటకు రావాలని తెలిపింది.

# ఇండియా కూటమి బలం ప్రదర్శించేనా ?

- **తొలిదశలో మంచి ప్రభావం చూపేనా**

**న్యూఢిల్లీ,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్) :**

ఇండియా కూటమి ఈసారి బలం ప్రద్శిస్తుందా లేదా అన్న చర్చ సాగుతోంది. మోడీని ఢీకొట్టి అధికారంలోకి వస్తామని అంటున్నా..సర్వేలు, పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ఏ మేరకు విజయం సధిస్తుందన్నది ఇప్పుడే చెప్పలేం. తొలిదశ ఎన్నికలు దక్షిణాదిలో జరుగుతున్నాయి. తమిళనాడు, కేరళలో కాంగ్రెస్‌కు మంచి అవకావం ఉందని కూడా సర్వేలు చెబుతు న్నాయి. ఈ క్రమంలో ఆ కూటమి ఏ మేరకు విజయం సాధిస్తుందో చూడాలి. జమిలి ఈ నినాదంతో నేఎన్నికలకు వెళ్లడానికి తొలుత బిజెపి పావులు కదిపినా సాధ్యం కాలేదు. అలా ఎన్నికల్లో ఎక్కువ రాష్ట్రాల్లో గెలిచి.. రాజ్యాంగ సవరణ ద్వారా అధ్యక్ష తరహా పాలనకు తెరతీయాలని భావిస్తోందని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగింది. ఈ విషయాన్ని పసిగట్టిన ప్రాంతీయ పార్టీల నేతలు బీజేపీ నినాదానికి అడ్డుకట్ట వేయడమే కాకుండా జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ శక్తిగా నిలవడానికి పావులు కదిపారు. ఇండియా కూటమిగా ఏర్పడ్డారు. అయినా తాజా పరిణామాలను గమనిస్తే వారు కూడా ఏమంత బలంగా లేరని తెలుస్తోంది. అయితే కలిసి వచ్చే ఇతర ప్రాంతీయ పార్టీలను కూడా కలుపుకుని వెళదామనుకున్నా కాంగ్రెస్‌కు పెద్దగా అండ దొరకడం లేదు. ఎందుకంటే కాంగ్రెస్ గెలిస్తే రాహుల్ ప్రధాని అన్న నినాదంతో అనేక పార్టీలు వెనకంజ వేస్తున్నాయి. అందుకే రాహుల్ కూడా మోడీ వ్యతిరేక నినాదాన్ని ఎత్తుకున్నారు. ఈ మేరకు బీజేపీ యేతర ప్రభుత్వాల సీఎంలతో మంతనాలు జరిపినా పెద్దగా ఫలితం కానలేదు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వంటి నేతలతో చర్చలు జరిపినా కార్యాచరణ కానరాలేదు. బీహార్ సిఎం నితీశ్ కుమార్ లాంటి వారు భారత రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచేలా యూ టర్న్ తీసుకున్నారు. అయితే కాంగ్రెస్ విపక్ష పార్టీగా విఫలం కావడం కూడా బిజెపికి కలసి వచ్చే అంశం. ఇప్పటికీ ఆయన జాతీయ రాజకీయాల్లో విజయం సాధిస్తామన్న ధీమాతో కాంగ్రెస్ కూటమి నేతలు ఉన్నారు. అయితే ఇదొక్కట సరిపోదు. కేంద్ర విధానాలను వ్యతిరేకిస్తున్న ప్రజలను కూడగట్టడం అంత సులవు కాదు. వారందరిని కూడగట్టాలి. బలహీనులపై దాడులు చేసిన మోతుబరులతో రాజీ కుదిర్చే అధికార యంత్రాంగం తీరు మారి, 'చట్టం తన పని తాను చేసుకునేలా' విధానాల రూపకల్పన జరగాలి. గిరిజనుల ఆవాసాలకు కనీసం రోడ్డు కూడా లేదని రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు ఘోషిస్తున్నాయి. మహిళపై నేరాలు నానాటికీ పెచ్చరిల్లుతున్నాయి. దళిత, గిరిజన, వెనుక బడిన తరగతులు, మహిళలు, మైనార్టీ తరగతుల సమస్యల పరిష్కారానికి యువ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడ మీద కత్తిలా వేలాడుతున్న సిపిఎస్ విధానాన్ని చర్చించాలి. పెట్టుబడిదారీ విధానాన్ని అమలు చేస్తున్న ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు ఖజానాను సంపన్నులకు దోచిపెట్టడమేగాక అవినీతిని పెంచి పోషిస్తున్నాయి. ప్రపంచబ్యాంకు ఆదేశిత సంస్కరణలు, జలయజ్ఞం వగైరా అవినీతి అందరికీ తెలిసిందే! అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన, పారదర్శకంగా నిర్ణయాలు, పంచాయతీలకు మున్సిపాలిటీలకు నిధులు వంటి అంశాలను ప్రత్యామ్నాయ కార్యక్రమం పేర్కొంది. రాజకీయ అవినీతిని అంతం చేయడం ప్రత్యామ్నాయ శక్తులకే సాధ్యం. ఎన్నికల సంస్కరణలు, ప్రధానంగా దామాషా ఎన్నికల విధానం నేటి అవసరం. మౌలికమైన భూమి సమస్య మొదలు విశ్వ వ్యాపితమైన పర్యావరణ అంశం వరకు అనేక విషయాలపై ప్రత్యామ్నాయ కార్యక్రమం పూర్తిగా సామాన్య పజల కోర్కెలను ప్రతిబింబించేదిగా వుండాలి. సంపన్నుల కొమ్ముకాసే చర్యల వల్ల కొద్దిమంది కోటీశ్వరులవుతున్నారు. కాబట్టి ఈ విధానాలకు ప్రత్యామ్నాయం రావాలి. అది ప్రత్యామ్నాయ రాజకీయ విధానాల ద్వారానే సాధ్యం.

పీపుల్స్ మోటివేషన్
People's Motivation
తెలుగు దినపత్రిక
శనివారం । ఏప్రిల్ । 20 । 2024



# మహిళలను తోబుట్టువుల్లా చూసిన ఏకైక పార్టీ టిడిపి : భూమా అఖిల ప్రియ

**శిరివెళ్ల, ఏప్రిల్19 (పీపుల్స్ మోటివేషన్) :**

మహిళలంటే సమాజంలో సగం జనాభా మాత్రమే కాదు, సమాజ శక్తిలో సగం అని. అందుకే మహిళలను తోబుట్టువుల్లా చూసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమె అని అల్లగడ్డ టీడీపి అసెంబ్లీ అభ్యర్థి భూమ అఖిల ప్రియ పేర్కొన్నారు. మండల కేంద్రము లోని 98 వ బూత్ లో కాపు పేట, రజక కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహన కోసం వచ్చిన అఖిల ప్రియకు టిడిపి యువనేత ఉల్లి వెంకట సుబ్బయ్య మరియు ఉల్లి బ్రదర్స్ మహిళలు పెద్ద ఎత్తున హాజరై ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాలనీలలో ఇంటింటి ప్రచారం చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ సింబల్ అయినటువంటి గెలిపించాలని కోరారు. మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి, వారిలో ఆత్మవిశ్వాసం నింపి, ఆర్థిక స్వావలంబనకు నిరంతరం పని చేసిన పార్టీ ఏదైనా ఉంధి అంటే అది ఒక తెలుగుదేశం పార్టీ మరియు భూమ దంపతులు మాత్రమే అని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో మహిళా రిజర్వేషన్లు వంటి విప్లవాత్మక నిర్ణయాలతో ఆడబిడ్డల జీవితాల్లో టీడీపి వెలుగులు నింపిందన్నారు. నేడు మళ్లీ మహిళలను మహాశక్తులుగా మార్చేందుకు హామీ ఇచ్చిందే మహాశక్తి పథకం. ఈ పథకం కింద ఇంట్లో చదువుకునే పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ 15,000 చొప్పున ఆర్థిక సహాయం, ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు చొప్పున అందిస్తాం అన్నారు. అలాగే ఆర్థిక పరిస్థితులు అనుకూలించని కారణంగా మన ఆడబిడ్డలు ఇంటికే పరిమితం కాకూడదు అన్న సదుద్దేశంతో'కలలకు రెక్కలు' అనే పథకాన్ని మన ప్రభుత్వం వచ్చాక అమలుచేయబోతున్నాం అన్నారు. ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసుకున్న ఆడబిడ్డలు పై చదువులు చదివేందుకు తీసుకునే రుణాలకు ప్రభుత్వమే పూచీకత్తుగా ఉంటుందనీ. అంతేకాకుండా కోర్సు కాలానికి ఋణం పై వడ్డీ కూడా టీడీపి ప్రభుత్వమే చెల్లిస్తుందనీ టిడిపి అభ్యర్థి భూమా అఖిల ప్రియ వివరించారు. ఆళ్లగడ్డ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటి చేస్తున్న తనను ఓటు ద్వారా ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కుందూరు మోహన్ రెడ్డి తెలుగు పెదరాయుడు మద్దేల సుబ్బరాయుడు కుందూరు మోహన్ రెడ్డి, ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నియోజకవర్గ అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం : గిత్త జయ సూర్య





**నందికొట్కూరు, ఏప్రిల్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**

నందికొట్కూరు పట్టణంలోని ఏబీఏం పాలెంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా జయ సూర్య మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గం అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాండ్ర పురుషోత్తం రెడ్డి, భాస్కర్ రెడ్డి, నిమ్మకాయల రాజు, లాయర్ భాస్కర్ ,సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చూసి ఆర్థికమంత్రి బుగ్గనకు ఆశీర్వదించండి



**బేతంచెర్ల, ఏప్రిల్19 (పీపుల్స్ మోటివేషన్):**

బేతంచెర్ల పట్టణ అభివృద్ధిని చూసి ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాద్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించండి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి కోరారు. శుక్రవారం పట్టణంలోని కోట పేట కాలనిలో ఎన్నికల ప్రచారంలో కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి మహిళలతో, వృద్ధులతో ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామిలో భాగంగా డోన్ నియోజకవర్గన్ని మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి, బేతంచెర్ల పట్టణ అభివృద్ధి గురుకుల పాఠశాల,ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాల, వాటర్ గ్రిడ్ ద్వారా త్రాగునీటి సమస్య పరిష్కరం గురించి ప్రజలకు తెలిపారు. కావున ఎన్నికల్లో బుగ్గన రాజేంద్రనాద్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి,రాష్ట్ర ఫైనాన్స్ డైరెక్టర్ ఖాజా హుసేన్, నాయకులు గూని నాగరాజు, కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు చింతా నాగిరెడ్డి,ఇబ్రహీం,సచివాలయాల టౌన్ కన్వీనర్ ఆజాం భాష, టౌన్ కన్వీనర్ ఖాజా హుస్సేన్, సచివాలయం టౌన్ కన్వీనర్ దక్కి శేఖర్, సచివాలయం కన్వీనర్ తలారి మల్లికార్జున, బుగ్గన రామకృష్ణారెడ్డి, బోయపేట హరి,సచివాలయం కన్వీనర్ ఫిరోజ్,అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి పోటేళ్ల పందాలు



**నంద్యాల/పగిడ్యాల, ఏప్రిల్ 19 (పీపుల్స్ మోటివేషన్):**

శుక్రవారం రోజు పగిడ్యాల గ్రామం లో శ్రీరామనవమి పండుగ సందర్భంగా గ్రామ పెద్దలు నాటు పోటళ్ళ పందెం నిర్వహించడం జరిగింది. గ్రామ పెద్దలు పోటీ సమయం లో ఎలాంటి గొడవలు జరగకుండా చాలా చక్కగా నిర్వహించారు. మొదటి బహుమతి 8000 రెండవ బహుమతి 6000 మూడవ బహుమతి 4000 నాలుగవ బహుమతి 2000 గా బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ పందెంకి పలు గ్రామాల నుంచి పొట్టెలు వచ్చి పాల్గొనడం జరిగింది.

## 100 కుటుంబాలు టిడిపిని వైసీపీలో చేరిక





**ఆలూరు, ఏప్రిల్ 19 (పీపుల్స్ మోటివేషన్):**

శుక్రవారం ఆలూరు నియోజకవర్గం ఆలూరు మండలం హత్తి బెలుగల్ గ్రామంలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన లింగాయతి సామాజిక వర్గం 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వదిలి వైయస్సార్ పార్టీలో చేరారు. ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి సమక్షంలో వారు చేరడం జరిగింది వారు మాట్లాడుతూ.. జగనన్న ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఈ రాష్ట్రంలో మహిళా సాధికారతే ముఖ్యంగా నా అక్క చెల్లెమ్మలు ఆర్థిక పురోగతి సాధించాలని 136 సార్లు బటన్ నొక్కి ఆర్థిక చేయూతనిచ్చిన మనందరి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో విరుపాక్షిని ఎమ్మెల్యేగా గెలిపించుకుని మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని మా అక్క చెల్లెమ్మల లక్ష్యమని మా లక్ష్యాన్ని మేం మరువం జగనన్న అని తెలపడం జరిగింది. పార్టీలో చేరిన వారి వివరాలు.. జె.శివకుమార్ స్వామి, డి చంద్రశేఖర్ గౌడ్, ప్రకాష్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, వీరేంద్ర గౌడ్ సిద్ధం గౌడ్, జయదేవ్, మంజు నేత్ర, దేవి భారతి, లలితమ్మ, నిర్మలమ్మ ఈ కార్యక్రమంలో ఆలూరు మండల వైఎస్సార్సీపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రమాద బాధితులను పరామర్శించిన జెడ్పీటీసీ

**శ్రీరంగాపూర్/ వనపర్తి, ఏప్రిల్ 19 (పీపుల్స్ మోటివేషన్):**



శ్రీరంగాపూర్ మండల్ నాగరాల గ్రామానికి చెందిన మాల శేఖర్,బాబు అన్నదమ్ములు పెబ్బేరుకు వెళ్ళుతూ శ్రీరంగాపూర్ శివారు నాగరాల మలుపు దగ్గర బైక్ స్కిడ్ అయ్యి ప్రమాదం జరిగింది శ్రీరంగాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చిన వారిని శ్రీరంగాపూర్ మండల జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ యాదవ్ పరామర్శించి కావాల్సిన వైద్యం అందించాల్సిందిగా ఆసుపత్రి సిబ్బందికి సూచించారు ఇట్టి కార్యక్రమంలో రామచందర్, బహుజన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాటిపాముల గ్రామంలో మద్యం పట్టివేత

● శ్రీరంగాపూర్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



**శ్రీరంగాపూర్/వనపర్తి, ఏప్రిల్ 19 (పీపుల్స్ మోటివేషన్):**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని తాటిపాముల గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తెలుగు ఈశ్వరయ్య ఇంటిలో మధ్యం అమ్ముతున్నాడనే పక్క సమాచారం మేరకు అట్టి ఇంటి పై రైడ్ చేసి కింగ్ఫిషర్ బీర్లు 10, ఒక ఆఫీసర్ ఛాయిస్ ఫుల్ బాటిల్, ఐబి హాఫ్లు రెండు, 10 డెక్కన్ బ్లూ కంపెనీకి చెందిన క్వార్టర్ సీసాలు పట్టుకోవడం జరిగింది. ఇటు దానిపై పంచనామా నిర్వహించి కేసు నమోదు చేయడమైనది. దీని విలువ అందజ 5365 రూపాయలు ఉంటుంది. మొత్తం 9.980 లీటర్స్ మధ్యం సీజ్ చేశారు.

## అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య




**బేతంచర్ల, ఏప్రిల్19 (పీపుల్స్ మోటివేషన్) :**

బేతంచర్ల మండల పరిధిలోని ఎం. పెండెకల్ గ్రామనికి చెందిన చెవిటి చిన్న పుల్లయ్య అనే రైతు రూ. 8 లక్షల అప్పులు చేసి అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల మేరకు గ్రామానికి చెందిన చెవిటి చిన్న పుల్లయ్యకు ఎకరన్నార సొంత పొలం సాగు చేసుకుంటూ నాలుగున్నర ఎకరాలు కౌలుకు తీసుకొని జీవనం కొనసాగించేవాడు. సరిగా వర్షాలు కురవక పోవడంతో సొంత పొలంలో గత కొన్ని నెలల క్రిందట బోరు వేయించుకున్నట్లు తెలిపారు. గత మూడు ఏళ్ళ నుండి వర్షాలు లేక పంట చేతికి రాక చేసిన అప్పులు కట్టలేక ఈనెల 17వ తేదీన పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లి పొలంలో పురుగుల మందు త్రాగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బేతంచర్ల లోని సిహెచ్ సెంటర్ కి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం వైద్యులు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రెండు రోజుల చికిత్స అనంతరం కొలుకోలేక శుక్రవారం మృతి చెందినట్లు భార్య దస్తగిరమ్మ తెలిపారు. మృతునికి చిన్నపిల్లలు బాబు,కూతురు వున్నారు.కావున ప్రభుత్వం రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని భార్య దస్తగిరమ్మ కోరారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## దేశానికి నరేంద్ర మోడీ, అమిత్ షా తెలంగాణకు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చాల అవసరం

- కిషన్ రెడ్డి సికింద్రాబాద్ పార్లమెంట్ నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున





2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఏప్రిల్ 18 నుంచి 25 వరకు ఎంపీ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. గౌరవనీయులు భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో 2014 నుంచి 2024 మధ్య కాలంలో భారతదేశం యొక్క అభివృద్ధి దేదీప్యమానంగా వెలుగొంది, ప్రపంచానికే తలమానికంగా అభివృద్ధి చెందుతుంది .2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కేంద్రంలో మరొక్కసారి బిజెపి ప్రధాని గామోడీ రావడంతో పాటు, తెలంగాణలో కిషన్ రెడ్డి అన్న కేంద్ర మంత్రి వర్యులు గా రావాలని తెలంగాణ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా రెండోసారి నామినేషన్ ను ఏప్రిల్ 19న అంగరంగ వైభవంగా నాయకులు కార్యకర్తలు అభిమానులతో ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేశారు.బిజెపి నాయకులు కొట్టె మల్లికార్జున మాట్లాడుతూ సామాన్య కార్యకర్త స్థాయి నుంచి కేంద్ర హోంశాఖ సహాయక శాఖ మంత్రి గా,కేంద్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులుగా, పలుమార్లు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా పనిచేసినటువంటి ఘనత కిషన్ రెడ్డి అన్నకి మాత్రమే దక్కుతుంది. ఈరోజు కేంద్రంలో నరేంద్ర మోడీ సారథ్యంలో మరొక్కసారి బిజెపి, తెలంగాణ రాష్ట్రంలో కిషన్ రెడ్డి నాయకత్వంలో బిజెపి అధికారంలో రావాలని ప్రతి ఒక్క కార్యకర్త ,నాయకులు, అభిమానులు, ప్రజలు కోరుకుంటున్నారు.రెండు తెలుగు రాష్ట్రాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఎంతోమంది నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు హైద్రాబాద్ కు వచ్చి కిషన్ రెడ్డి అన్న నామినేషన్ ర్యాలీలో పాల్గొనడం జరిగింది. కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి అన్న కుటుంబ సమేతంగా ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకొని, ఆశీస్సులు తీసుకొని డాక్టర్ లక్ష్మణ్, చింతల రామచంద్ర రెడ్డి , కృష్ణ యాదవ్ సమక్షంలో నామినేషన్ ర్యాలీలో ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయం నుండి మహబూబా కాలేజీ వరకు ర్యాలీ నిర్వహించి తదనంతరం సమావేశం ఏర్పాటు చేశారు. నామినేషన్ ర్యాలీకి ముఖ్యఅతిథిగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ రావడం జరిగింది. తదనంతరం నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ సికింద్రాబాద్ పార్లమెంట్ లో రెండవసారి భారీ మెజారిటీతో కిషన్ రెడ్డి అన్న గెలవడంతో పాటు, మరొక్కసారి కేంద్రంలో మంత్రివర్యులు అవ్వాలని కోరుకుంటున్నారు. రాబోయే రోజుల్లో నరేంద్ర మోడీ సారథ్యంలో మూడవసారి కేంద్రంలో బిజెపి సర్కార్ , నరేంద్ర మోడీ మళ్లీ ప్రధానమంత్రి అవ్వడంతో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్న మళ్ళీ కేంద్రమంత్రి వర్యులు ఖచ్చితంగా అవుతారనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నామని బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున పేర్కొన్నారు. ప్రధాని మోడీ స్ఫూర్తితో కిషన్ రెడ్డి అన్న,బండి సంజయ్, డాక్టర్ లక్ష్మణ్ స్ఫూర్తితో రాజకీయాలకు వచ్చిన మాలాంటి ఉన్నత విద్యావంతులందరూ కిషన్ రెడ్డి అన్న సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిచి, రెండవ సారి కేంద్రమంత్రి అవ్వాలని కోరుకుంటున్నారని బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియా తో పేర్కొనడం జరిగింది.

## నూతన విద్యార్థుల సంఘం ఆవశ్యకత ఉంది : పాపని నాగరాజు

- నేడు " విద్యా ప్రైవేటీకరణ - కార్పోరేటీకరణ్కెంది ".
- కార్పోరేట్‌గా ఉన్న విద్యాసంస్థల యాజమాన్యాలు రాజకీయ నేతలుగా అవతరించడమైనది.
- అటానామస్, న్యాక్, అంటూ కొత్త పేర్లతో ప్రజలకు ఆకర్షిస్తున్న కార్పోరేట్ విద్యా సంస్థలు

**డోన్, ఏప్రిల్ 19 (పీపుల్స్ మోటివేషన్) :**

ఆంధ్రప్రదేశ్ ఇటు తెలంగాణాలో మరియు దేశంలో అన్ని రాజకీయ పార్టీల అనుభంధంగా విద్యార్థి సంఘాలు నిర్మాణం అయ్యి, వారివారి ఎజెండాలు - జెండాలనే మోస్తు నడుచుకుంటున్నవి. దాంతో రాజకీయ పార్టీల విధానాలు - అవసరాల అనుకూలత కేంద్రంగా కార్యాచరణను కొన సాగిస్తున్న క్రమంలో విద్యార్థి సంఘాల కార్యచరణ ఉంది, ఉంటుంది. దాంతో విద్యార్థుల సమస్యలు - అవసరాలు నెరవేర్చడం కోసం జరగాల్సిన, జరపాల్సిన ఉద్యమాలు జరపడం లేదు. అందుకే నేడు " విద్యా ప్రైవేటీకరణ - కార్పోరేటీకరణ్కెంది ". ముఖ్యంగా కార్పోరేట్‌గా ఉన్న విద్యాసంస్థల యాజమాన్యాలు రాజకీయ నేతలుగా అవతరించడం వరకు వెళ్లింది. వారు, వీరు అని తేడా లేకుండా ఇప్పుడు కొత్తగా " అటానామస్ విద్యాసంస్థల - ప్రైవేట్ యూనివర్శిటిల ఏర్పాటుతో పాటు వాటన్నింటికి న్యాక్ గుర్తింపు - ఎన్ఐఆర్ఎఫ్ గుర్తింపు " లాంటి ఒ కొత్త పేరుతో ప్రజలను ఆకర్షించే వాటిని తెరమీదకు తెచ్చారు. దీంతో ఏలాగైనా సరే డబ్బే, సంపాధనే లక్ష్యంగా కులాలు, మతాలు, జాతులు, తెగలు, లింగం అనే అంశం కేంద్రంగా వివక్షత, అసమానత మరియు దోపిడీలను సృష్టిస్తున్నారు. ప్రభుత్వమే విద్యను తమ ఆధినంలో పెట్టుకొని నిర్వహించి ఉంటే విద్యాలయాలు నేడు బ్రోకర్, చోర్ రాజకీయ నేతల, ప్రైవేట్ పెట్టుబడుదారుల చేత ఏర్పాటయ్యేవి కావు. అంతేకాదు వాటికి విజ్ఞానవంతుల్కెన వివిధ రకాల ఆవిష్కర్తలు, పరిశోధనలు, శాస్త్రవేత్తలు బాధ్యులుగా లేదా సలహాదారులుగా ఉండి ఉంటే సమాజ అభివృద్ధికి దోహదపడేవి. విద్య అంటేనే ఉద్యోగం - ఉపాధి - మంచి కంపెనిలో ఎక్కువ ప్యాకేజీ (జీతం) కల్పించే రంగం అనే నిర్వచనంతో నేడు వర్ధిల్లుతుంది. ఆ ప్యాకేజీ అందించే విద్యాసంస్థలే ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత, శాస్త్ర, సాంకేతిక సంస్థలన్నట్లు తల్లీదండ్రుల మెదడుల్లో నిండిపోయింది. కనుకా ఈ బ్రోకర్ - చోర్ రాజకీయాల నుండి విద్యను వేరు చేయాల్సిన అవసరం నేడు ఉంది. అప్పుడే సామాజిక, శాస్త్ర, సాంకేతిక, ఆర్థికరంగాల్లో అణిచివేత, వివక్షత, అసమానత దోపిడీ లాంటివి లేకుండా నూతన ప్రగతిశీల ఆవిష్కరణలు జరుగుతవి. పైన పేర్కొన్నట్లు అందరికి విద్య - అందరిది విద్యగా కావాలన్న అందుకు నిధులు, నియమాకాలు కావాలి. వీట్టట పాలకులు రాజకీయ ప్రయోజనాల కేంద్రంగా కాకుండా సమాజ ప్రయోజనాలను ఆశించి విద్యకు నిధులు, నియమాకాలను సమకూర్చి అభివృద్ధికి దోహదపడాల్సిన అవసరం ఉంది. ఇందు కోసం పాఠశాల, హస్టల్, కాలేజీ, యూనివర్శిటీ ఒకటేమిటీ అన్నిరంగాల వారి దగ్గరికి వెళ్లీ భావజాల ప్రచారం చేయడంతో పాటు ఉద్యమాలు చేయడం నేటి జరూర్ కర్తవ్యం. అప్పుడే " విద్య జాతీయాకరణ " అనేది నినాదం కాదు, అది భావితరాల భౌవిష్యత్ అవుతుంది. ఈ సంఘం లక్ష్యం : 1. విద్య ప్రైవేటులేని జాతీయాకరణ కావాలని, 2. విద్యకు నిధులు, ప్రజల అవసరాలకు తగ్గట్టు నియమాకాలు కావాలని, 3. విద్యాలయాలలో బ్రోకర్, చోర్ రాజకీయ నేతల మరియు రాజకీయాలు రాకుండా ఉంచాలని, 4. ఎలాంటి కుల - మత -లింగ అణిచివేత, వివక్షత, అసమానత మరియు దోపిడీలు లేనటువంటి విద్య కావాలని, 5. జనాభా తగ్గట్టు విద్యాసంస్థల ఏర్పాటు చేయాలని, 6. సామాజిక, ఆర్థిక, పారిశ్రామిక, చేతివృత్తుల అభివృద్ధి కోసం జాతీయ విద్యాసంస్థల ఏర్పటు చేయాలని, 7. ఐఐటి, ఐఐఐటి, ఎన్ఐటి, సెంట్రల్ యూనివర్శిటీలు, ఐఐఎం, వృత్తివిద్యా సెంట్రల్ యూనివర్శిటీలు తదితరవి అధనంగా ఏర్పాటు చేయాలని, 8. అన్ని పాఠశాల, కళాశాలల, యూనివర్శిటీల ఏర్పాటు మరియు ఇంటిగ్రేటెడ్ హస్టళ్ళ ఏర్పాటు చేయాలని, 9. ప్రైవేటీ అటానామస్ విద్యాసంస్థల- ప్రైవేట్ యూనివర్శిటిల ఏర్పాటు ఆపాలని, 10. అన్ని విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీకి అడ్డుకట్టవేయాలని, ఈ ఫీజులు దోచుకుంటున్న వాటిపై ఇడి, ఇన్‌కంట్యాక్స్ దాడులు చేసి ఆ డబ్బును విద్య కోసం ఖర్చు చేయాలి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, ఒడిషా రాష్ట్రాల నుండి వచ్చిన ప్రతినిధులతో 18-19 ఏప్రిల్, 2024న హైదరాబాద్‌లో సమావేశంజరిగింది. ఈ సందర్భంగా ఇండియా విద్యార్థి సంఘం (ఐఎస్‌యు) ప్రకటిస్తున్నాము. జాతీయ హడక్ కమిటీ అధ్యక్షులుగా పాపని నాగరాజు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నాం. ఈ సంఘంలో ఏర్పడిన తెలంగాణ బహుజన విద్యార్థి సంఘంను విలీనం చేసుకున్నాము.



జాతీయ కమిటీ ప్రతినిధుల తరుపున పి వెంకటేష్ గౌడ్ (తెలంగాణ), జి. విజయ్ కుమార్, ఇక్బాల్ (ఆంధ్రప్రదేశ్)

## ఆసుపత్రిని పరిశీలించిన వనపర్తి జిల్లా అధ్యక్షుడు



**శ్రీరంగాపూర్ /వనపర్తి, ఏప్రిల్ 19 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి రోగుల పరీక్షల కొరకు తెప్పించి పని చేయకుండా మూలకు పడిన సీబిపి మిషన్ గురించి డాక్టర్ తో వాకబు చేసి రోగులకు దాని అవసరం పరిగణనలోకి తీసుకుని ఆ మిషన్ పని చేయడానికి ఏ ఖర్చు అయినా నేను భరిస్తాను అని హామీ ఇచ్చారు తక్షణమే అందుబాటులోకి తీసుకు రావాలని ఆదేశించారు.

**ఆసుపత్రిలో పరిశుభ్రతను పరిశీలించిన జడ్పీటీసీ..**


శ్రీ రంగాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శినీ ఆసుపత్రి కి పిలిపించి పరిశుభ్రత పాటించడానికి గ్రామ పంచాయతీ సిబ్బందినీ ఒక్కరిని రెగ్యులర్ గా పంపించి ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండకుండా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంచందర్, బహుజన రమేష్ లు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజల చూపు మోడీ వైపు




**నర్సంపేట, ఏప్రిల్ 19 (పీపుల్స్ మోటివేషన్):-**

నర్సంపేట పట్టణంలో శుక్రవారం రోజున భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు శీలం రాంబాబు ఆధ్వర్యంలో సర్వాపురం ఇంటిదగ్గర ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర్ సీతారాం నాయక్ విచ్చేసి మాట్లాడుతూ పార్లమెంట్ లో మీ నర్సంపేట ప్రజలు నన్ను ఆదరించి ఒకసారి పార్లమెంటు పంపాలి అని మరొకసారి ఆదరించి మళ్లీ పార్లమెంటుకు పంపుతారని ఆశిస్తున్నాను అని అన్నారు, నర్సంపేట ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తాను అని దేశం మొత్తం మోడీ హావా నడుస్తుందని బూత్ అధ్యక్షులతో మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎలక్షన్ లో ప్రతి బూత్ అధ్యక్షుడు పార్లమెంటు గెలుపులో ముందుండాలని ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి మరోసారి మోడీ సర్కార్ అని నేను నినాదంతో ముందుకు సాగి మహబూబాబాద్ ఎంపీ స్థానాన్ని నరేంద్ర మోడీ కి ఒక బహుమతి గా ఇవ్వాలని ప్రతి బూత్ అధ్యక్షుడు కంకణం కట్టుకోవాలని అన్నారు. అనంతరం పార్టీలోకి నరేంద్ర మోడీ సంక్షేమ ఫలాలు నరేంద్ర మోడీ అభివృద్ధి చూసి బీఆర్ఎస్, కాంగ్రెస్, నుండీ భారతీయ జనతా పార్టీలో కి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, అనంతరం కేంద్రా పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను కలిసి ఓటును అభ్యసించారు, లబ్ధిదారులకు అనేక కేంద్ర పథకాలు ఉన్నాయి వాటిని సద్వినియోగం చేసుకోగలరని వేడుకున్నారు, ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, పట్టణ కమిటీ సభ్యులు, బిజెపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## తండ్రికి తనయుడి ప్రచారం



ఊరును బాగు చేయాలి లేకుంటే లావైపోతాం.. అనే మహేష్ బాబు శ్రీమంతుడు సినిమాలో డైలాగ్ లాగా.. తండ్రి కొడుకులిద్దరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గురువారం నిర్వహించిన ప్రచారంలో భాగంగా నగర ప్రజలందరిలో తండ్రి, తనయుడు గురించే చర్చ నడిచింది. ఇదిలా ఉంటే ప్రజలకు మంచి చేస్తానని తనను ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. నగరంలోని ఎస్.ఏ.పీ క్యాంపు వద్ద నుంచి ఆయన 4వ విడత టి.జి భరత్ సైకిల్ భరోసా యాత్ర చేపట్టారు. ఈ యాత్రలో టి.జి భరత్‌తో పాటు ఆయన కుమారుడు టి.జి విభు కూడా పాల్గొన్నారు. తండ్రి టి.జి భరత్‌తో పాటు నగరం మొత్తం సైకిల్ తొక్కి విభు ఆకర్షణగా నిలిచారు.

- పీపుల్స్ మోటివేషన్ న్యూస్ కర్నూలు

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

శనివారం । ఏప్రిల్ । 20 । 2024



# కపటనీతికి మారుపేరు కాంగ్రెస్

**హైదరాబాద్,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్):**

కపట నీతికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు.. ముఖ్యంగా యువతకు అరచేతిలో వైకుంఠం చూపించి తెలంగాణలో అధికారంలోకి వచ్చిందన్నారు. తమ 120 రోజుల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులతో సహా అందరికీ ద్రోహం చేయడం ప్రారంభించిందని ఎక్స్ వేదికగా విమర్శించారు. ప్రియాంక గాంధీ వంటి కాంగ్రెస్ అగ్రనాయకులు అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చారని, కానీ.. అధికారంలోకి వచ్చాక అసలు అటువంటి హామీ ఏమివ్వలేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట మార్చారని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఫిబ్రవరి 1 నుంచి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అన్ని వార్తాపత్రికల మొదటి పేజీల్లో తమ జాబ్ క్యాలెండర్ గురించి ప్రకటనలు ఇచ్చింది. వాస్తవానికి బీఆర్ఎస్ హయాంలో భర్తీ చేసిన 30 వేల ఉద్యోగాలకు కేవలం నియామక పత్రాలను ఇచ్చి ఆ ఉద్యోగాలను కాంగ్రెస్ పార్టీ నిస్సిగ్గుగా తమ ఖాతాలో వేసుకుంటోంది. అన్ని పోటీ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తామన్న హామీపై యూ టర్న్ తీసుకుంటూ.. టెట్ పరీక్ష ఫీజును రూ.400 నుంచి రూ.2వేలకు పెంచింది. బల్మూరి వెంకట్ వంటి ఆ పార్టీ నాయకులను ఎన్నో కోర్టు కేసులు వేసి.. అనేక పోటీ పరీక్షలు రద్దవ్వడానికి కారణమయ్యారు. నిరుద్యోగుల ఉసురు పోసుకుని, ప్రతిఫలంగా వెంకట్ ఎమ్మెల్సీ పదవిని అందుకున్నాడు. కానీ.. ప్రభుత్వ ఉద్యోగ ఆశావహులను మాత్రం దిక్కుతోచని స్థితిలో వదిలేసింది కాంగ్రెస్. ఆ పార్టీ అసలు రంగు ఇప్పుడిప్పుడే బయటపడుతోంది. తమని నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీకి నిరుద్యోగ యువత గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చింది' అంటూ ట్వీట్ చేశారు.

## బిఆర్ఎస్‌కు మరో షాక్

- **సిఎం రేవంత్‌తో ప్రకాశ్ గౌడ్ భేటీ**
- **నేడు కాంగ్రెస్‌లో చేరుతారని ప్రచారం**

**హైదరాబాద్,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్):**

లోక్ సభ ఎన్నికల ముందు గ్రేటర్‌లో బీఆర్ఎస్ కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు. తాజాగా రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మరోసారి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. శనివారం రేవంత్ సమక్షంలో ప్రకాశ్ గౌడ్ తన అనుచరులతో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలుస్తోంది. జనవరి 28న ప్రకాశ్ గౌడ్ సీఎం రేవంత్ ను కలిశారు. అప్పటి నుంచి ఆయన పార్టీ మారుతారనే ప్రచారం జరుగుతోంది. అయితే తాను పార్టీ మారడం లేదని.. నియోజకవర్గ అభివృద్ధికి నిధుల కోసమే సీఎంను కలిసినట్లు చెప్పారు. తాజాగా మరోసారి సీఎం రేవంత్ ను కలవడంతో ప్రకాశ్ గౌడ్ చేరిక ఖాయమైనట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన 39 మంది ఎమ్మెల్యేల్లో ఇప్పటి వరకు ముగ్గురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ప్రకాశ్ గౌడ్ కూడా పార్టీ మారితే బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేల సంఖ్య నాలుగుకు చేరుతుంది.

## వైకాపాకు అనుకూలంగా పనిచేస్తున్న వెంకట్రామిరెడ్డి

- **సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిపై వేటు**

**అమరావతి,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్):**

సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె వెంకట్రామిరెడ్డిని సస్పెండ్ చేశారు. ఈ మేరకు పంచాయతీరాజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం పంచాయతీరాజ్ విభాగంలో అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేస్తున్న వెంకట్రామిరెడ్డి వైసిపికి అనుకూలంగా ప్రచారం చేస్తున్నారు. బద్వేలు, మైదుకూరు, ప్రొద్దుటూరు ఆర్‌టిసి డిపోల్లో ఉద్యోగుల సంఘ నాయకుడు చంద్రయ్యతో కలిసి ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి వైసిపిని గెలిపించాలని ప్రచారం చేశారు. వీటిపై ఎన్నికల కమిషన్‌కు టిడిపి ఫిర్యాదు చేసింది. కడప జిల్లా ఎన్నికల అధికారి ఇచ్చిన నివేదిక ఆధారంగా వెంకట్రామిరెడ్డి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లు నిర్ధారించి సస్పెండ్ చేసింది. వెంకట్రామిరెడ్డి ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేస్తున్నారని టిడిపి ఫిర్యాదు చేసింది. అనేక పత్రికల్లో వచ్చిన ఫొటోలు, వార్తలనూ పరిశీలించినట్లు ఎన్నికల కమిషన్ పేర్కొంది. సస్పెన్షన్ కాలంలో హెడ్ క్వార్టర్‌ను విడిచి వెళ్లొద్దని ఉత్తర్వుల్లో పేర్కొంది.

## ఇరాన్‌పై ప్రతీకార దాడులు

**టెహ్రాన్,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్):**

ఇజ్రాయెల్ అన్నంత పనీ చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల ఇరాన్ చేసిన దాడులకు ప్రతీకారంగా ఆ దేశం క్షిపణలను ప్రయోగించినట్లు అమెరికాకు చెందిన ఓ సైనికాధికారి వెల్లడించారు. ఇరాన్‌లో శుక్రవారం తెల్లవారుజామున పెద్ద ఎత్తున పేలుడు శబ్దాలు వినిపించినట్లు వార్తలు వెలువడిన కాసేపటికే సదరు అధికారి ఈ విధంగా స్పందించారు. తమ దేశంపై పరిమిత స్థాయిలో దాడికి దిగినా.. పరిణామాలు తీవ్రంగానే ఉంటాయని ఇజ్రాయెల్‌ను ఇరాన్ ప్రధాని ఇబ్రహీం రైసీ హెచ్చరించిన రోజు వ్యవధిలో ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. తాము మరింత భారీ దాడులకు దిగితే ఇజ్రాయెల్ మిగలదని ఆయన తేల్చి చెప్పారు. ఇరాన్‌లో అణు కార్యక్రమాలకు కేంద్రంగా ఉన్న ఇస్ఫహాన్ నగరంలో శుక్రవారం ఉదయం భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు స్థానికులు తెలిపారు. అవి ఏంటనేది ఇంకా అక్కడి ప్రభుత్వం అధికారికంగా వెల్లడించలేదు. కానీ, ముందు జాగ్రత్తగా దేశవ్యాప్తంగా గగనతలాన్ని మూసివేసింది. వాణిజ్య, పౌర విమానాలకు అనుమతులను రద్దు చేసింది. మరికొన్నింటిని ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు. ఆ నగరంలో అతిపెద్ద సైనిక శిబిరంతో పాటు పలు అణు కేంద్రాలు ఉన్నాయి. మరోవైపు ఇరాన్ తమ గగనతల రక్షణ వ్యవస్థను యాక్టివేట్ చేసినట్లు అక్కడి అధికారిక మీడియా ఐఆర్ఎన్ఏ వెల్లడించింది. అలాగే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను సైతం సిద్ధం చేసింది. గుర్తు తెలియని మినీ డ్రోన్లను ధ్వంసం చేయడానికి ఈ చర్య తీసుకొన్నట్లు ఓ ప్రభుత్వ అధికారిని ఉటంకిస్తూ ఇరాన్ మీడియా ఐఆర్ఐబీ వెల్లడించింది. సిరియాలోని తమ రాయబార కార్యాలయంపై ఇటీవల జరిగిన గగనతల దాడి ఇజ్రాయెల్ పనేనని ఇరాన్ భావిస్తోంది. ఆ దాడిలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ దళానికి చెందిన ఏడుగురు సైనికాధికారులు మృతి చెందారు. దానికి ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించిన ఇరాన్.. శనివారం ఏకంగా 170 డ్రోన్లు, 30కి పైగా క్రూజ్, 120కి పైగా బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్' పేరుతో విడతల వారీగా డ్రోన్లను ప్రయోగించింది. తర్వాత సైనిక స్థావరాలే లక్ష్యంగా క్రూజ్, బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసింది. దీంతో అప్రమత్తమైన ఇజ్రాయెల్.. ఇరాక్ గగనతలం మీదుగా వస్తున్న డ్రోన్లను బహుళ అంచెల రక్షణ వ్యవస్థతో కూల్చివేసింది. క్రూజ్ క్షిపణులనూ విజయవంతంగా అడ్డుకుంది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్'లో ఇరాన్‌తో పాటు.. ఆ దేశానికి మద్దతిస్తున్న లెబనాన్, సిరియా, ఇరాక్‌లోని మిలిటెంట్ సంస్థలూ పాల్గొన్నాయి. ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, రాకెట్ల వర్షం కురిపించాయి. వాటన్నిటినీ అమెరికా సహకారంతో టెల్ అవీవ్ సమర్థంగా తిప్పికొట్టింది. అప్పటి నుంచి ఇరాన్‌పై ప్రతీకారం తప్పదని ఇజ్రాయెల్ హెచ్చరిస్తూ వచ్చింది. అమెరికా సహా ప్రపంచ దేశాలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేసినప్పటికీ.. టెల్ అవీవ్ మాత్రం తన ప్రణాళికలను అమలు చేసింది!

## రెండోరోజూ నామినేషన్ల పర్వం

- **నిజామాబాద్‌లో బాజిరెడ్డి, పెద్దపల్లిలో వంశీ దాఖలు**





**హైదరాబాద్,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గానికి భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతుకు రెండు సెట్ల నామినేషన్లు అందించారు. బాజిరెడ్డి వెంట మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్ రెడ్డి, ఎమ్మెల్యే, డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, గణెలిష్ గుప్తా, నిజామాబాద్, జగిత్యాల జడ్పీ చైర్మన్లు పాల్గొన్నారు. ఈ పసందర్భంగా బిఆర్ఎస్ మాత్రమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. అలాగే పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ నామినేశన్ వేశారు. ఈ సందర్భగా మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అనంతరం మాట్లాడిన ఆయన.. ఎంపీగా గెలిపిస్తే పెద్దపల్లి ప్రజలకు సేవ చేస్తానన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో తుపాకీ తూటాలకు ఎదురు నిలిచిన వ్యక్తి కాకా వెంకటస్వామి అన్నారు. నిరుపేదలకు పట్టాలు ఇచ్చి గుడిసెలు వేయించిన ఘనత కాకా వెంకట స్వామి దన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని చూసి కన్నుమూస్తానని కాక చెప్పారు..కానీ వచ్చిన తెలంగాణను కేసీఆర్ సర్వనాశనం చేశారని విమర్శించారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వ లేదన్నారు. వచ్చిన తెలంగాణను కేసీఆర్ అప్పుల పాలు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఒక్క సారి అవకాశం ఇస్తే..పెద్దపల్లి ఎంపీగా ప్రజలకు సేవ చేస్తానని చెప్పారు.

## సంతానం కోసం గరుడప్రసాద వితరణ

- **చిలుకూరు ఆలయానికి పోటెత్తిన భక్తులు**
- **భారీగా ట్రాఫిక్ జామ్‌తో కదలని వాహనాలు**

**హైదరాబాద్,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్):**

నగర శివారులోని చిలుకూరు బాలాజీ ఆలయం వైపు వెళ్లే మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. గరుడ ప్రసాద వితరణపై విస్తృత ప్రచారం నేపథ్యంలో చిలుకూరు బాలాజీ ఆలయానికి భారీగా భక్తులు పోటెత్తారు. మాసబ్‌ట్యాంక్ నుంచి మెహదీపట్నం, నానల్ నగర్, లంగర్‌హౌస్, సన్‌సిటీ, అప్పా జంక్షన్ మీదుగా చిలుకూరు ఆలయం వరకు 10 కి.మీ పైగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. భక్తులు వాహనాల్లో రావడంతో చిలుకూరు బాలాజీ ఆలయం వైపు వెళ్లే మార్గంలో శుక్రవారం ఉదయం భారీగా ట్రాఫిక్ జాం నెలకొంది. సంతానం లేని వారికి గరుడ ప్రసాదం వితరణపై ప్రచారం నేపథ్యంలో ఉదయం నుంచే భారీగా భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఈ క్రమంలో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోగా.. వాహనాదారులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలిలోని ఔటర్ రింగ్ సర్వీస్ రోడ్డు కూడా వాహనాలతో నిండిపోయింది. దాదాపు లక్ష మంది వరకూ వాహనాల్లో వెళ్లినట్లు అంచనా వేస్తుండగా.. పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దేందుకు యత్నించారు.

## నమ్మించి గొంతుకోయడం మీకే అలవాటు

- **కెటిఆర్ ట్వీట్‌కు ఘాటుగా సమాధానం ఇచ్చిన వెంకట్**

**హైదరాబాద్,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్) :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ఏర్పడ్డాక మొట్టమొదటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, కేసీఆర్, కేటీఆర్ తెలంగాణ సమాజానికి ఒరగబెట్టింది ఏంటని ప్రశ్నించారు. ఇప్పుడు ఇంట్లో కుర్చీబెట్టాక తెలంగాణ యువత గుర్తుకు వచ్చిందా? గత పదేళ్లుగా గుర్తుకు రాలేదా? అని నిలదీశారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారి అయినా వాళ్లని కలిసిన పాపాన పోలేదని.. ఇప్పుడు కేటీఆర్ ఎగిరి గంతేస్తున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో విద్యార్థులు, యువతకు సంబంధించిన అంశం ఒక్కటి అయినా ఉందా?.. ఇంటికో ఉద్యోగం అనే నినాదంతో 2014లో అధికారంలోకి వచ్చారని, గత పదేళ్ళలో ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేకపోయారని.. కానీ మీ ఇంటి నిండా ఉద్యోగాలే అని బల్మూర్ వెంకట్‌అన్నారు. బీఆర్ఎస్ ఇచ్చిన ప్రతీ నోటిఫికేషన్‌లో చిక్కు ముడులేనని, తాను వేసినవి తప్పుడు కేసులు అయితే, న్యాయస్థానం ఎందుకు ఆ నోటిఫికేషన్‌లను రద్దు చేస్తుందని ప్రశ్నించారు. ఇప్పుడు కేటీఆర్ ఎవ్వరినీ తప్పు పడుతున్నారు? తననా లేక న్యాయస్థానాన్నా?.. ఎమ్మెల్యే పదవిలో ఉండి ఏం మాట్లాడుతున్నారో తెలుసుకోవాలన్నారు. పేపర్ లీకేజీకీ కేటీఆర్ ఏమంటారు? వాటికి కూడా తానే కారణం అంటారా? లీకుల గురించి నోరు మెదిపితే ఎక్కడ మీ బాగోతం బయట పడుతుందోనని తెలివిగా లీకేజీ ప్రస్తావన తీయట్లేదని బల్మూర్ వెంకట్ విమర్శించారు. కాంగ్రెస్ నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతీ హామీకి కట్టుబడి ఉన్నామని, ఇదీ ప్రజా ప్రభుత్వమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు ఇప్పటికీ ఎప్పటికీ యువతకు అందుబాటులోనే ఉన్నారని.. ఉంటారని స్పష్టం చేశారు. మునుపటి లాగా ప్రగతి భవన్‌లో కంచెలు వేసే రోజులు పోయాయన్నారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలని, తెలంగాణ ఉసురు పోసుకుంది మీ కుటుంబమేనని ఆరోపించారు. వచ్చే ఎన్నికల వరకూ బీఆర్ఎస్ పార్టీ ఉంటదా? అనే సందేహం అందరికీ కలుగుతోందని.. తానెప్పుడూ.. ఎప్పడి లాగానే నిరుద్యోగులను కలుస్తూ.. ఫోన్లో మాట్లాడుతున్నానని వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని బల్మూర్ వెంకట్ అన్నారు. మీలా నమ్మించి గొంతు కోసే రకం కాదన్నారు. అసలు కేసీఆర్, కేటీఆర్‌కు తెలంగాణ యువత గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. తెలంగాణ యువత సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో ఉందని, తెలంగాణ యువత భవిష్యత్తుకు తమ ప్రభుత్వం గ్యారంటీ అని బల్మూర్ వెంకట్ స్పష్టం చేశారు.

## ఓటేయకున్నా ఫర్వాలేదు

- **మీ కుమారుడిని ఆశీర్వదించండి**
- **మాజీ రక్షణమంత్రి ఆంటోనికి రాజ్‌నాథ్ సూచన**

**కొట్టాయం,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్):**

మీకు కుమారుడికి ఓటేయకపోయినా.. కనీసం అతడిని ఆశీర్వదించండని అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత ఏకే ఆంటోనీని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. ఆంటోనీ కుమారుడు అనిల్ భాజపా టికెట్‌పై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ పడుతున్న సంగతి తెలిసిందే. అనిల్ గతేడాది కమలం పార్టీలో చేరారు. కేరళలోని పథనంథిట్ట నుంచి ఆయనకు టికెట్ దక్కింది. ఆ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో రాజ్‌నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..'ఏకే ఆంటోనీజీకి నేను చెప్పాలనుకునేది ఒక్కటే. మీ కుమారుడికి మీరు ఓటు వేయకపోయినా కనీసం ఆశీస్సులైనా అందించాలి. కొద్దిరోజుల క్రితం ఆయన మాటలు ఆశ్చర్యాన్ని కలిగించాయి. ఆంటోనీ ఇబ్బందిని అర్థం చేసుకోగలను. కాంగ్రెస్ ఒత్తిడి వల్ల అలా మాట్లాడి ఉండొచ్చని అన్నారు. అనిల్ భాజపాలో చేరడంపై ఇటీవల ఏకే ఆంటోనీ బహిరంగంగా స్పందించారు. తన కుమారుడు ఓడిపోవాలని, ఆయన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి అయిన ఆంటో ఆంటోనీ విజయం సాధించాలని అన్నారు. 'కాంగ్రెస్ పార్టీ నా మతం' అని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఎన్నికలు భారత్, దాని రాజ్యాంగ పరిరక్షణకు సంబంధించినవి అయినందునే మీడియా సమావేశంలో మాట్లాడేందుకు వచ్చినట్లు వెల్లడించారు. తన తండ్రి వ్యాఖ్యలపై స్పందించిన అనిల్.. కాంగ్రెస్‌లో కాలం చెల్లిన నేతలు ఉన్నారని, తన తండ్రి పరిస్థితి చూస్తే జాలేస్తోందని వ్యాఖ్యానించారు. పథనంథిట్టలో తన విజయం ఖాయమని స్పష్టంచేశారు.

## రాముడిపేరుతో రాజకీయాలు మానండి

**మహబూబ్‌నగర్,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్) :**

దేశంలోని యువతకు ఉద్యోగావకాశాలు కల్పించకుండా శ్రీరాముడి పేరుతో మోసం చేస్తూ ఓట్ల కోసం వస్తున్న పార్టీలను, నాయకులను గుర్తించి వారితో అప్రమత్తంగా ఉండాలని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. బిజెపి నేతలు రాముడి పేరుతో రాజకీయాలు చేయడం సరికాదన్నారు. హామీలను నెరవేర్చే దమ్ము కేవలం కాంగ్రెస్‌కు మా÷-తరమే ఉందన్నారు. ఈ సందరబంగా ఆయన నాగర్‌కర్నూలు పరిధిలో పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను అధికసంఖ్యలో గెలిపించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకుందామని అన్నారు. నాగర్‌కర్నూల్ లోక్‌సభ స్థానానికి పోటీ చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ శాసనసభ ఎన్నికల సందర్భంగా కేసీఆర్‌ను తిట్టి, లోక్‌సభ ఎన్నికల్లో భారాసలో చేరి ఆయన్ను పొగుడుతూ పోటీ చేస్తున్నారని విమర్శించారు. భారాస ఎంపీగా ఉన్న రాములు భాజపాలో చేరి కుమారుడిని ఆ పార్టీ ఎంపీగా పోటీ చేయిస్తున్నారని ఎద్దేవా చేశారు. సుమారు 30ఏళ్ల పాటు కాంగ్రెస్‌పార్టీలోనే ఉంటూ సేవలు అందిస్తున్న మల్లురవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికలు పూర్తవగానే ఇందిరమ్మ కమిటీలువేసి గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపడతామని తెలిపారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి మెజారిటీ ఓట్లు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఎంపీ అభ్యర్థి మల్లురవి ప్రసంగిస్తూ దేశంలో భాజపాను గ్దదెదించాలని, రాహుల్‌గాంధీని ప్రధానిగా చేసి నిరుద్యోగ, వ్యవసాయరంగ సమస్యలను పరిష్కరించు కుందామన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# టచ్ చేస్తే కాలి మస్సై పోతావ్

- నేను హైటెన్షన్ వైర్ లాంటి వాడిని
- ఇక్కడున్నది రేవంత్ అని తెలుసుకో
- పాలమూరు నుంచి కెసిఆర్ గెలిచినా చేసిందేమీ లేదు
- ప్రాజెక్టులు కట్టకుండా ఎండబెట్టిన ఘనుడు కెసిఆర్
- కాంగ్రెస్‌ను ఓడించేందుకు బిఆర్ఎస్‌తో కలసి బిజెపి కుట్రలు
- ప్రజలను బానిసలు చేసిన గజ్వేల్ దొరలు, గద్వాల గడీల దొరసాని
- వంశీచంద్ నామినేషన్ ర్యాలీలో సిఎం రేవంత్ ఘాటు విమర్శలు

**మహబూబ్‌నగర్,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్):**

కేసీఆర్‌కు కాలం చెల్లిందని.. కారు షెడ్డుకు పోయిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ వార్నింగ్ ఇచ్చారు. మా ఎమ్మెల్యేలను కంచె వేసి కాపాడుకుంటాం. ఇక్కడున్నది రేవంత్ రెడ్డి. ఈ సాయంత్రానికి నీ దొడ్లో ఎంతమంది ఎమ్మెల్యేలు ఉంటారో లెక్క పెట్టుకో అని కేసీఆర్‌కి రేవంత్ సవాల్ విసిరారు. మహబూబ్‌నగర్‌లో ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. మా ఎమ్మెల్యేలను ముట్టుకో.. మాడి మస్సైపోతావు అంటూ హెచ్చరించారు. పార్లమెంటులో నోరు లేకపోయినా పాలమూరులో ఇల్లు లేకపోయినా 2009 లోక్‌సభ ఎన్నికల్లో కేసీఆర్‌ను పాలమూరు ప్రజలు గెలిపించారని చెప్పారు. కృష్ణానది పక్కనే ప్రవహిస్తున్న పాలమూరులో ఎందుకు ప్రాజెక్టులు కట్టలేదని ప్రశ్నించారు. విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో సహకరించలేదన్నారు. పరిశ్రమలను జిల్లాకు తీసుకురాలేదని కానీ మళ్లీ కేసీఆర్ ఓట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. ఎంపీ శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్‌లో పాలమూరు గురించి ఏనాడు మాట్లాడలేదన్నారు. ప్రజలు కారును బొంద తీసి పాతి పెట్టారని ఎద్దేవా చేశారు. కారును తూకం పెట్టి అమ్ముడేనని సెటైర్లు గుప్పించారు. రేవంత్ రెడ్డి హై టెన్షన్ వైర్ అని చెప్పారు. ఎమ్మెల్యేలను కంచె వేసి కాపాడుకుంటానని స్పష్టం చేశారు. ఇది ఆడబిడ్డల ప్రభుత్వమని.. స్వయం సహాయక బృందాలతో మహిళా సంఘాలను ఆదుకున్నామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోయినా తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టంచేశారు. కేంద్రం నుంచి రూ.30 వేల కోట్లు రాబట్టి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. గజ్వేల్ దొరలు – గద్వాల గడీల దొరసాని ప్రజలను బానిసల్లాగా మార్చుకున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో పాలమూరుకి మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. పాలమూరుకి ఇప్పుడు సువర్ణ అవకాశమొచ్చిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ సాధించే బాధ్యత తమదని తెలిపారు. మీ బిడ్డగా అడుగుతున్న...ఒక్కసారి పాలమూరులోని రెండు పార్లమెంటు స్థానాలను గెలిపించాలని కోరారు. బీజేపీ నేత డీకే అరుణ మోదీ పార్టీలో ఉందన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు తేలేకపోయిందని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద శాపనార్థాలు పెడుతున్నారని మండిపడ్డారు. 100 రోజులు కాకమునుపే ప్రభుత్వాన్ని కులదోయాలని బీఆర్ఎస్, బీజేపీ నేతలు కుట్రలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. పదేళ్లు రాష్ట్రంలో కేసీఆర్, కేంద్రంలో మోదీ పాలమూరుకు చేసిందేమీ లేదన్నారు. నాడు పలుగు, పారాబట్టి పాలమూరు నుంచి వలసలు పోయేవారని చెప్పారు. నేడు అదే పాలమూరు బిడ్డ నాయకుడై దేశం నలుమూలలు తిరిగి పాలమూరు ప్రతిష్ఠ పెంచారని అన్నారు. వంశీ చంద్ రెడ్డి ని, మల్లు రవిని లక్ష మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ని గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. పాలమూరు కోసం అనేక ప్రాజెక్టులు చేపట్టాం. పదేళ్లుగా ఈ జిల్లాను ఎడారిగా మార్చారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చారా? పార్లమెంటులో నిద్రపోవడానికా భారాసకు ఓటు వేయాలని రేవంత్ ప్రశ్నించారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. పాలమూరు –రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కేవలం మూడునెలలు మాత్రమే అయ్యిందని, పిట్టల దొరకు తాతయ్యగా కేసీఆర్ తయారయ్యారని విమర్శించారు. పాలమూరుకు కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. పనిలోపనిగా బీజేపీ అభ్యర్థి డీకే అరుణపైనా విరుచుకుపడ్డారు. పదేళ్లలో కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు ఏం చేసిందని ప్రశ్నించారు. ఢిల్లీలో మోడీ, గల్లీలో కేసీఆర్ పాలనను చూశామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని, తమను ఓడించేందుకు ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. లక్ష మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంపీ ఎన్నికల్లో పాలమూరులో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ పాలమూరు నుంచి గెలిచి చేసిందేమి లేదని విమర్శించారు. పాలమూరును కేసీఆర్ నిర్లక్ష్యం చేశాడని... పాలమూరు లిఫ్ట్ ను కూడా పూర్తి చేయలేదన్నారు. గతంలో పాలమూరుకు మంత్రి పదవులు కూడా దక్కలేదని.. డీకే అరుణ కూడా ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని విమర్శించారు. పాలమూరు అభివృద్ధి కావలంటే 2 ఎంపీ సీట్లలో కాంగ్రెస్ గెలిపించాలని కోరారు సీఎం రేవంత్. వంశీచంద్ రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలన్నారు.

## హామీలను గాలికొదిలేసి విమర్శలా

- సిఎం రేవంత్‌పై మండిపడ్డ బాజిరెడ్డి

**నిజామాబాద్,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలో హామీలను గాలికి వదిలేసి, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేసిన సీఎం రేవంత్ రెడ్డిపై నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డిని కాంగ్రెసోళ్లే బొంద పెడుతారని ఆ పార్టీ నాయకుడే ఒకరు తనకు ఫోన్ చేసి చెప్పారని బాజిరెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో బాజిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఒక పాత ఫ్రెండ్ నాకు ఫోన్ చేసిండు. నిజామాబాద్‌లో నువ్వు(బాజిరెడ్డి) గెలుస్తున్నవ్ అని చెప్పాడు. పాత కాంగ్రెస్ నేతలంతా కలిసి రేవంత్ రెడ్డిని ఏదో ఒక రోజు బొంద పెడుతారని ఆయన నాతో చెప్పారు. హనుమంత రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. వీళ్లంతా కత్తులు పట్టుకుని తిరుగుతున్నారు.. రేవంత్‌ను ఎప్పుడు పొడిచేది తెల్వదు అని నా పాత ఫ్రెండ్ ఫోన్ చేసి చెప్పాడని బాజిరెడ్డి తెలిపారు. పేగులు మెడలో వేసుకోవడానికి.. నువ్వేమైనా మేకలు, కోళ్లు కోసేటోడివా..? బొంద పెట్టడానికి, బుల్లెట్లు దించడానికి నువ్వు ముఖ్యమంత్రివా..? రౌడీవా..? అని రేవంత్‌పై బాజిరెడ్డి నిప్పులు చెరిగారు. హామీలు నెరవేర్చకుండా ఏవేవో పిచ్చి మాటలు మాట్లాడుతున్నావు. దొంగ మాటలు చెప్పి తప్పించుకుంటున్నావు అని రేవంత్‌ను దుయ్యబట్టారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన నేతలను పార్లమెంట్ ఎన్నికల తర్వాత కుక్కల కంటే హీనంగా చూస్తారు అని బాజిరెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు లోక్‌సభ నియోజకవర్గానికి భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతుకు రెండు సెట్ల నామినేషన్లు అందించారు. బాజిరెడ్డి వెంట మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్ రెడ్డి, ఎమ్మెల్యే, డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, గణెళిష్ గుప్తా, నిజామాబాద్, జగిత్యాల జడ్పీ చైర్మన్లు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ గోదాంలో అగ్నిప్రమాదం

**యాదాద్రి భువనగిరి,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్):**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఓం సాయి ప్లాస్టిక్ గోదాంలోభారీ అగ్ని ప్రమాదంచోటుచేసుకుంది. దట్టంగా పొగలు అలుముకోవడంతో గుర్తించిన సిబ్బంది వెంటనే బయటక పరుగులు తీశారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న ÷ర్ సిబ్బంది మంటలు ఆర్పేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణహాని జరగలేదు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## తల్లి విజయమ్మకు షర్మిల బర్త్‌డే విషెస్

- ఎన్నికల ప్రచారంలో ఉంటూనే ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు
- అమెరికాలో మనవడి దగ్గర సేదదీరుతున్న విజయమ్మ

**కడప,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్) :**

వైయస్ విజయమ్మకు ఆమె కుమార్తె, ఏపీ పీసీసీ చీఫ్ వైయస్ షర్మిల శుక్రవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాకు జన్మనిచ్చి.. ఆ జన్మకు సార్థకత చేకూర్చుకోవడానికి నాకు అండగా, చీకటిలో వెలుగుగా, వేదనలో సాంత్వనగా, విలువలను, విశ్వాసాన్ని నింపిన నిస్వార్థ రూపం నువ్వు అమ్మ... నీకు ఆ దేవుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలను, మనః శాంతిని, ఆనందాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తూ.. హ్యాపీ బర్త్‌డే మా అంటూ ఎక్స్ వేదికగా వైయస్ షర్మిల కన్నతల్లికి బర్త్‌డే విషెష్ చెప్పారు. అయితే ఎన్నికల సమయంలో పీసీసీ చీఫ్ వైయస్ షర్మిల న్యాయ యాత్ర చేస్తూ.. బిజీ షెడ్యూల్ ఉండి కూడా కన్నతల్లికి బర్త్ డే విషెష్ చెప్పారు. మరోవైపు సరిగ్గా ఎన్నికలు సమయంలో వైయస్ విజయమ్మ యూఎస్‌లోని వైయస్ షర్మిల కుమారుడు వైయస్ రాజారెడ్డి వద్దకు వెళ్లిపోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఒకే రాష్ట్రంలో అంటే... ఆంధ్రప్రదేశ్ వేదికగా అటు కుమారుడు వైయస్ జగన్, ఇటు కమార్తె వైయస్ షర్మిల ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం వీరిద్దరు రెండు పార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆ క్రమంలో ఒకరికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తే.. మరొకరికి రాజకీయంగా నష్టం కలిగే అవకాశాలున్నాయని ఆమె భావించారని తెలుస్తుంది. అందుకే మధ్య మార్గంగా వైయస్ విజయమ్మ అమెరికాకు పయనమైనట్లు ఓ చర్చ అయితే సదరు వర్గాల్లో జరుగుతుంది. గత ఎన్నికల వేళ.. అంటే 2019 ఎన్నికల్లో వైయస్ జగన్ వెంటనే పులివెందుల్లోని వైయస్ ఫ్యామిలీ అంతా ఆయన అడుగులో అడుగు వేసి నడిచింది. కానీ ప్రస్తుత ఎన్నికల వేళ ఆ పరిస్థితులు లేవు. ఇంకా చెప్పాలంటే వైసీపీ అధినేత వైయస్ జగన్ వెంట వైయస్ అవినాష్ ఫ్యామిలీ మినహా మరొకరు లేరనే ఓ ప్రచారం సాగుతుంది. క్రమంలో తన ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని కన్నతల్లి వైయస్ విజయమ్మపై సీఎం వైయస్ జగన్ తీవ్ర ఒత్తిడి చేశారని తెలుస్తుంది. అందుకు ఆమె అయిష్టత చూపడమే కాకుండా... కుమార్తె వైయస్ షర్మిలకు మద్దతుగా ప్రచారం చేస్తానంటూ వైయస్ జగన్‌కు విజయమ్మ స్పష్టం చేసినట్లు సమాచారం. ఎందుకంటే.. తన భర్త, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డికి రాజకీయ జీవితాన్ని ప్రసాదించింది కాంగ్రెస్ పార్టీ. ఆయన తుది శ్వాస వరకు ఆ పార్టీలోనే కొనసాగారు. మళ్లీ ఆయన కుమార్తె వైయస్ షర్మిల.. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర విభజనతో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ నామ రూపాలు లేకుండా పోయింది. మళ్లీ ఆ పార్టీతోనే రాష్ట్రంలోనే కాదు.. కుమార్తె రాజకీయ జివితంలో సైతం కొత్త కళ వస్తుందని విజయమ్మ ఆశించారని.. అందుకే తన నిర్ణయాన్ని కుమారుడికి వివరించినట్లు తెలుస్తోంది. కానీ వైయస్ విజయమ్మ నిర్ణయాన్ని వైయస్ జగన్ నిర్ద్వందంగా తొసి పుచ్చారని సమాచారం. ఇక చేసేది లేక వైయస్ విజయమ్మ అయిష్టంగా యూఎస్ వెల్లారనే ప్రచారం నడుస్తుంది.

## ప్రజల్లోకి రావడంతో ప్రత్యర్థుల్లో వణుకు

- అందుకే వివేకా హత్యపై కోర్టులో కేసు
- హైకోర్టులో సవాల్ చేస్తానని ప్రకటన
- ఇంటింటి ప్రచారంలో సునీతారెడ్డి

**కడప,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్) :**

వైఎస్ వివేకా హత్య ప్రచారంపై కడప కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్తానని వైఎస్ వివేకా కూతురు సునీత వెల్లడించారు. ఏపీలో జరుగుతున్న ఎన్నికల్లో వైఎస్ వివేకా హత్యా నిందితుల పేర్లను ఎక్కడా కూడా ప్రస్తావించవద్దని గురువారం కడప కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.ముఖ్యంగా సునీత, షర్మిల , చంద్రబాబు, పవన్ కల్యాణ్ , నారా లోకేష్, పురందేశ్వరి, పులివెందుల టీడీపీ అభ్యర్థి బీటెక్ రవిలు వివేకా హత్య కేసు అంశం మాట్లాడవద్దని వైసీపీ వైఎస్సార్ జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు కడప కోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసులో వైసీపీ ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డిని హంతకుడిగానూ, సీఎం జగన్ ఆయన్ను కాపాడుతున్నట్లుగానూ చేస్తున్న ప్రచారాలను ఆపాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మిల తరుపున ప్రచారం చేస్తున్న సునీత కేసుపై స్పందించింది. న్యాయం కోసం ప్రజాతీర్పు కోరుతుంటే వైసీపీ అడ్డుపడుతుందని, పులివెందులలో ప్రచారం చేయకుండా కేసులు వేస్తున్నారని ఆరోపించారు. ప్రచారంలో భాగంగా తాను ఇంటింటికి రాలేకపోతున్నానని, ఎన్నికల్లో షర్మిలను గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్యపై మాట్లాడకూడదంటూ వైసీపీ నేతలు కోర్టుకు వెళ్లడంపై వివేకా కుమార్తె వైఎస్ సునీతా రెడ్డి స్పందించారు. న్యాయం కోసం ఇప్పుడు నేను ప్రజల ముందుకు వస్తే.. ఏం చేయాలో తోచక వైసీపీ నేతలకు వణుకు పుట్టి కోర్టుకెళ్లారని అంటూ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం పులివెందులలో వైఎస్ సునీతా రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. తన తండ్రి వివేకా హత్యకు గురై ఐదేళ్లుగా న్యాయపోరాటం చేసేది ప్రజలందరికీ తెలుసన్నారు. ఇక్కడ ఫెయిల్ అయిన వ్యక్తి ఇంకో దగ్గర ఎలా పనికొస్తాడు?.. ఈ ఐదేళ్లలో బయట మీడియా ముందు మాట్లాడింది ఐదుసార్లు మాత్రమే అని చెప్పుకొచ్చారు. తనకు జరిగిన అన్యాయంపై గత రెండు నెలలుగా మాట్లాడడం మొదలు పెట్టానన్నారు. ఈ ఐదేళ్లలో వివేకాను ఎంత అవమానించారో.. ఎవరు ఎన్ని మాటలు మాట్లాడారో అందరికి తెలుసన్నారు. ఐదేళ్లుగా నరకం చూపించిన ఇదే వైసీపీ నేతలు.. ఇప్పుడు న్యాయం కోసం ప్రజల ముందుకు వెళితే అనేక రకాలుగా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను మళ్లీ ఎక్కడ పై కోర్టుకు వెళతానో అని పులివెందుల నియోజకవర్గంలో తమకు సాయం చేసే వారిని బెదిరిస్తున్నారని అన్నారు. అవతల పార్టీ స్టేట్‌మెంట్ కూడా వినకుండా ఏకపక్షంగా ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకొని వైసీపీ వారు రూల్ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశఆరు. వైఎస్ వివేకా హత్యకేసులో నిందితులకు ఓటు వేయవద్దని పులివెందుల ప్రజలను కోరారు. రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిలకు ఓటువేసి పార్లమెంటుకు పంపాలంటూ పులివెందుల ప్రజలను వైఎస్ సునీత కోరారు

## తెలంగాణలో ఆడవాళ్లు లిక్కర్ దందా చేయరు

- కెసిఆర్ కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయం
- మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు



**సిద్దిపేట,ఏప్రిల్ 19(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణలో ఆడపిల్లలు లిక్కర్ దందా నడపరని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఉద్దేశించి మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. మరికొద్ది రోజుల్లో కేసీఆర్ ఇంట్లో వాళ్ళు జైలుకు వెళ్లక తప్పదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌పై మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. 1985లో కేసీఆర్ మొదటిసారిగా సిద్దిపేట ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి 39 ఏండ్లుగా సిద్దిపేటలో కుటుంబ పాలన సాగుతోందని విమర్శించారు. శుక్రవారం నంగునూర్ మండలం కోనాయిపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన అనంతరం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేసీఆర్ అంటే కాళేశ్వర రావు అంటారు కానీ నంగునూర్ లోని ఒక్క చెరువులో నీళ్ళు లేవని విమర్శించారు. ఎన్నికలు కవితను తీహార్ జైలు నుంచి బయటకు తెచ్చే ఎన్నికలు కావన్నారు. రఘునందన్‌రావు దుబ్బాకలో ఓడిపోవడం ఎంత నిజమో కామారెడ్డిలో కేసీఆర్‌ను బీజేపీ వాళ్లు ఓడించింది అంతే నిజమన్నారు. రూ.1600 కోట్లతో సిద్దిపేట నుంచి ఎలకతుర్తి వరకు కేంద్ర నిధులతో రోడ్ పనులు నడుస్తున్నాయన్నారు. ఇంకా ఐదేండ్లు ఉచిత రేషన్ బియ్యం అందిస్తామన్నారు. రేవంత్ రెడ్డి గెలిచి నాలుగు నెలలు అయినా రూ.4 వేల పించన్ ఇవ్వలేదన్నారు. రేవంత్ రెడ్డి లంకె బిందెలు ఉన్నాయని అధికారంలోకి వచ్చాడా?.. లేదా ఖాళీ బిందెలు ఉన్నాయని అధికారంలోకి వచ్చాడా? అని వ్యాఖ్యలు చేశారు. మోదీ రైతులకు సబ్సిడీతో ఎరువుల బస్తాలు అందించారన్నారు. హరీష్‌రావు గట్టు మీద నిల్చున్నారని.. కాంగ్రెస్‌లోకి పోతారా?.. అందులోనే ఉంటారా? అనేది తెల్వదంటూ కామెంట్స్ చేశారు. దేశం బాగుండాలి అంటే బీజేపీ గెలవాలన్నారు. రాష్ట్రంలో ఒక్క ముదిరాజ్ ఎమ్మెల్యే గెలిస్తే ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రేవంత్ రెడ్డి డిసెంబర్ 9 న రెండు లక్షల రుణమాఫీ చేస్తానని నేటికీ రుణమాఫి చేయలేదని విమర్శించారు. దేశంలోని ఇస్లామిక్ తీవ్రవాదం పోవాలి అంటే.. హిందూ మత రక్షణ జరగాలి అంటే నరేంద్ర మోడీ గెలవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కులం పేరుతో చేస్తున్న రాజకీయాలను తిప్పి కొట్టాలని రఘునందన్ రావు పిలుపునిచ్చారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

శనివారం । ఏప్రిల్ । 20 । 2024



# బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు అవినీతి పార్టీలే

- అందుకే బిఆర్ఎస్‌ను ప్రజలు ఓడించారు
- కేంద్రంలో వచ్చేది మళ్లీ మోడీ ప్రభుత్వమే
- ఖమ్మం ఎన్నికల ర్యాలీలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్

**ఖమ్మం,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్):**

బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు అవినీతి పార్టీలే అని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆరోపించారు. మోదీ ప్రభుత్వం మాటలు ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతోంది తెలంగాణ బీజేపీ. జాతీయ పెద్దలతో ఎన్నికల ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక రూపొందించింది. ఇందులో భాగంగానే ఖమ్మం జిల్లాలో నిర్వహించిన రోడ్‌షోలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో రాజ్ నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు కోసం, అభివృద్ధి కోసం ప్రజలు ఆశించారని.. బీఆర్ఎస్ అవినీతి ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొట్టారన్నారు. బిజెపి ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకుందని అన్నారు. జమ్ము కాశ్మీర్ 370 ఆర్టికల్ లాంటి కీలకమైన నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. బీజేపీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అయోధ్యలో రామ మందిరం ఏర్పాటు చేశామని చెప్పారు. త్రిపుల్ తలాక్ ఎత్తేశామని... మహిళలకు గౌరవం ఉండాలని చట్టాలు చేశామన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఉమ్మడి పౌర చట్టం తీసుకుని వస్తామని హామీ ఇచ్చారు. మళ్ళీ మోదీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ పేదరికం పోగడుతాం అన్నారని... దేశంలో పేదరికం పెరిగిందన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదరికం పోయిందని అన్నారు. ప్రపంచ దేశాలు భారత్ ఏం చేయబోతుందని చూస్తున్నాయని... అంతటి గౌరవాన్ని మోది హయాంలో వచ్చిందని వెల్లడించారు. ఆర్థిక స్థితిలో 11వ స్థానం నుంచి ఇప్పుడు 5 వ స్థానంలో ఉందన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఉక్రెయిన్, రష్యా యుద్ధం జరుగుతోందని... మోదీఅక్కడి తెలుగు వారిని కాపాడారన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకంలో 70 సంవత్సరాలు దాటిన వారికి 5లక్షల రూపాయల ఉచిత వైద్యం అందించామన్నారు. బీజేపీని గెలిపించాలని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు.

## ఎవరు ఎవరితో టచ్‌లో ఉన్నారో తేలుతుంది

- ఓపిక పడితే అన్నీ బయటకు వస్తాయి
- కాంగ్రెస్‌లో అంతా తోపులేని, ..ఏమీ చేయలేరని వ్యాఖ్య
- బిజెపి గ్రాఫ్ పడిపోవడంతో మోడీకి నిద్ర పట్టడం లేదు
- కెసిఆర్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన జగ్గారెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్) :**

కెసిఆర్ బయటకు వస్తే మా అస్త్రాలు మేం బయటికి తీస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. కెసిఆర్ ఏం చేసినా ఈ ప్రభుత్వానికి ఏమీ కాదన్నారు. బిఆర్ఎస్ లో ముగ్గురు, బజెపిలో ఇద్దరు మాత్రమే లీడర్లని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో లీడర్లకు కొదవ లేదన్నారు. కేసీఆర్ కామెంట్లపై జగ్గారెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం నాడు గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ బయటకు వస్తే తమ అస్త్రాలు తాము బయటకి తీస్తామన్నారు. రేవంత్ రెడ్డి తోపు, భట్టి విక్రమార్క ఇంకో రకం తోపు, ఉత్తమ్ బ్రిలియంట్, కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరూ తోపే.. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రేణుక చౌదరి, జీవన్ రెడ్డి, వీహెచ్ తోపులు... పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తోపులేనని అన్నారు. కాంగ్రెస్‌లో అందరూ తోపులేనని చెప్పారు. కేసీఆర్ ఏం చేసినా తమకు ఏం కాదన్నారు. బీఆర్ఎస్‌లో ముగ్గురు, బీజేపీలో ఇద్దరు మాత్రమే లీడర్లని చెప్పారు. కాంగ్రెస్‌లో లీడర్లకు కొదవ లేదన్నారు. తాము పాండవులమని.. విజయం తమవైపే ఉంటుందని చెప్పారు.బిజెపి గ్రాఫ్ పడిపోవడంతో ప్రధాని మోడీ, అమిత్ షాకు నిద్ర పట్టడంలేదన్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తమతో 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని చేసిన వ్యాఖ్యలపై జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. కెసిఆర్ మాటలకు ఆగస్టులో సమాధానం చెప్తామని వెల్లడించారు. ఎవరి ఎమ్మెల్యేలు ఎవరితో టచ్ లో ఉన్నారో త్వరలో తెలుస్తోందన్నారు. బీజేపీ నేతలు తాము దేశభక్తులమంటూ డబ్బా కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. అసలైన దేశభక్తులు రాహుల్ గాంధీ కుటుంబమేనని చెప్పారు. రాహుల్ గాంధీకి డబ్బా కొట్టుకోవాల్సిన అవసరం లేదన్నారు. డూప్లికేట్ బీజేపీ నేతలు డబ్బా కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీ నేతలు గ్రాఫిక్స్ హీరోలని సెటైర్లు గుప్పించారు. ఇప్పుడు వస్తున్న సినిమాల్లో పస లేదని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వంపై ఏఐసీసీకి పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. కేసీఆర్ ఏం మాట్లాడినా తమ వ్యూహం తమకు ఉందన్నారు. తాము చాలా అలెర్ట్‌గా ఉన్నామన్నారు. కేసీఆర్ మైండ్ గేమ్ ఆడుతున్నాడని.. ఆయన మాటలని ప్రజలు సీరియస్ గా తీసుకోవడం లేదని చెప్పారు. తమకు ఎప్పటికప్పుడు సమాచారం వస్తుందన్నారు. ÷శివంత్ రెడ్డి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారని చెప్పారు. కేసీఆర్ మాటలకు ఆగస్టులో సమాధానం చెబుతామని మందలించారు. తమ ఎమ్మెల్యేలు కేసీఆర్‌కి టచ్‌లో ఉన్నారా? బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారా అనేది ఎంపీ ఎన్నికలు అయ్యాక తెలుస్తుందన్నారు. ప్రభుత్వం కూలిపోతుందని కేసీఆర్ ఏ ఆలోచనతో అన్నారో ఆయనకే తెలియాలన్నారు. కేసీఆర్ ఏం చేసినా దాన్ని ఎలా తిప్పికొట్టాలో తమకు తెలుసునని జగ్గారెడ్డి అన్నారు.

## ఏపీలో ట్రిబుల్ ఇంజన్ పాలన

- నామినేషన్ దాఖలు చేసిన పురందేశ్వరి

**రాజమండ్రి,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో ట్రిబుల్ ఇంజన్ పాలన అవసరమని బీజేపీ అధ్యక్షురాలు, రాజమండ్రి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. శుక్రవారం నాడు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజమండ్రి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిగా దగ్గుబాటి పురందేశ్వరి నామినేషన్ దాఖలు చేశారు. పురంధేశ్వరి నివాసం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు వీకే సింగ్, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, ఎన్డీయే కూటమి అభ్యర్థులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, మద్దిపాటి వెంకటరాజు, బత్తుల బలరామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ... మూడు పార్టీలకు చెందిన కార్యకర్తలు తన నామినేషన్ ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపారని చెప్పారు. సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసుకుని మూడు పార్టీల క్యాడర్‌ను ఎన్నికల్లో సమన్వయం చేసుకుంటున్నామని వివరించారు. ఏపీలో ఐదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. ఏపీలో కొత్త పరిశ్రమలు రావటం లేదని చెప్పారు. మహిళలపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు, ఎస్సీలకు సీఎం జగన్ రెడ్డి అన్యాయం చేశారని విరుచుకుపడ్డారు. దళిత డ్రైవర్ హత్య కేసులో ప్రధాన నిందితుడైన వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబును జగన్ పక్కన కూర్చోబెట్టుకుంటున్నారని మండిపడ్డారు. గోదావరి ప్రక్షాళన కోసం కేంద్రం రూ.57 కోట్లు మంజూరు చేసినా వైసీపీ ప్రభుత్వం ఎందుకు పనులు చేపట్టలేదని ప్రశ్నించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని నిరుపయోగంగా మార్చారని దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హిందూపురంలో బాలకృష్ణ నామినేషన్

- భారీగా తరలివచ్చిన అభిమానులు

**హిందూపురం,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్):**

హిందూపురం అసెంబ్లీ స్థానానికి టీడీపీ అభ్యర్థి, సినీనటుడు నందమూరి బాలకృష్ణ నామినేషన్ వేశారు. మూడోసారి హిందూపురం నుంచి పోటీ చేస్తున్న ఆయన శుక్రవారం సూగూరు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటి నుంచి భార్యతో కలిసి నామినేషన్ కు బయలు దేరారు. ఈ సందర్భంగా ఆర్వో కార్యాలయం వరకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్వో కార్యాలయంలో ఎన్నికల అధికారికి బాలకృష్ణ నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మూడోసారి హిందూపురం నుంచి పోటీ చేస్తున్నానని తెలిపారు. నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, ఇచ్చిన మాటకు కట్టుబడుతారనే నమ్మకంతో ప్రజలు తనపై అభిమానం పెంచుకుంటున్నారని తెలిపారు.నాన్న ఎన్టీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లోకి అడుగుపెట్టానని, అన్ని గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, మురికి కాలువలు నిర్మించానని వెల్లడించారు. కరోనా సమయంలోనూ ప్రజలకు అందుబాటు లో ఉండి పనిచేశానని పేర్కొన్నారు. అన్న క్యాంటిన్ ద్వారా ఉచితంగా అన్నదానం చేశామని బాలకృష్ణ వివరించారు. టీడీపీ - జనసేన - బీజేపీ కూటమిని తట్టుకునే శక్తి ఎవరికీ లేదని నందమూరి బాలకృష్ణ అన్నారు. హిందూపురంను ఏ విధంగా అభివృద్ధి చేశామో ప్రజలు చూస్తూనే ఉన్నారన్నారు. ప్రతిపక్షంలో ఉన్న హిందూపురం అభివృద్ధి కోసం పని చేస్తున్నామని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక 20 నుంచి 30 సంవత్సరాలు రాష్ట్రం వెనుకబడిపోయిందన్నారు. విద్య వైద్యం అన్ని విషయాల్లోనూ నష్టం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పెట్టేందుకు చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని బాలకృష్ణ తెలిపారు. ఎన్టీఆర్ హయాంలోనే తూముకుంటలో పారిశ్రామిక వాడ ఏర్పాటు చేశామని బాలయ్య తెలిపారు. హిందూపురంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. టీడీపీ హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడానికి స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గురువారం సాయంత్రం హిందూపురానికి చేరుకున్నారు. ఈ సారి బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధరాదేవి కూడా ఆయనతో పాటు ఆయన సతీమణి డమ్మి అభ్యర్థిగా నామినేషన పత్రాలు అందజేయనున్నారు.

## నామినేషన్ వేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**నాగర్‌కర్నూల్,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్):**

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నామినేషన్ వేశారు. మొదటి సెట్ నామినేషన్ పత్రాలను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి పీ ఉదయ్ కుమార్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్ హాజరయ్యారు.

## సర్వేలన్నీ బిఆర్ఎస్‌కే అనుకూలం: జగదీశ్ రెడ్డి

**భువనగిరి,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్):**

ఏ సర్వే చూసినా ప్రజల్లో బీఆర్ఎస్ పార్టీకి అనూహ్యంగా మద్దతు పెరిగిందని, పది సీట్లు బీఆర్ఎస్ గెలుస్తుందని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ నేతృత్వంలో అర్వపల్లి యోగానంద లక్ష్మి నర్సింహస్వామి ఆలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ప్రత్యేక పూజలు చేసి రోడ్ షో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగదీష్ రెడ్డి మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌లో తన్నులాటాలు ఎక్కువై వాళ్లకు వల్లే వెన్నుపోటు పొడుచుకుంటారని తెలిపారు. బీఆర్ఎస్‌ను లేకుండా చేయడం ఎవరితరం కాదని, చంద్రబాబు లాంటి రాక్షసులను తన్ని తరిమేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీకి ఉందన్నారు. పాలన చేయమంటే తప్పించుకొని తిరుగుతున్న దద్దమ్మ రేవంత్ అని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా కరువు తాండవం చేస్తున్నదని, నీళ్లు ఇవ్వమంటే కాంగ్రెస్ నాయకులు తప్పించుకు తిరిగుతున్నారని విమర్శించారు. మాస్ లీడర్, బలహీన వర్గాల నాయకుడు క్యామ మల్లేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

## నామినేషన్లు వేసిన ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు

- రాజమండ్రిలో పురందేశ్వరి..కుప్పంలో భువనేశ్వరి
- హిందూపురంలో నటుడు బాలకృష్ణ నామినేషన్లు
- బాలయ్య ఆస్తి విలువ 81.63 కోట్లుగా ప్రకటన
- అందులో 9 కోట్ల 9లక్షల 22వేల అప్ప ఉన్నట్లు అఫిడవిట్





**అమరావతి,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్):**

ఎపిలో ఒకేరోజు ముగ్గురు కుటుంబ సభ్యులు నామినేషన్లు వేశారు. టిడిపి నుంచి చందరబాబు పక్షాన ఆయన భార్య భువనేశ్వరి కుప్పంలో నామినేషన్ దాఖలు చేశారు. హిందూపురంలోఆమె అన్న బాలకృష్ణ కూడా శుక్రవారం నామినేషన్ వేశారు. ఇకపోతే రాజమండ్రిలో వీరి పెద్దక్క పురంధేశ్వరి బిజెపి అబ్యర్థిగా నామినేషన్ వేశారు. మంగళగిరిలో లోకేశ్ నామినేషన్ వేస్తారు. హిందూపురంలోబాలకృష్ణ తన సతీమణి వసుంధరతో కలిసి హిందూపురం ఆర్వో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ కు వేస్తున్న సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. నామినేషన్ పత్రాల్లో ఆయన తన ఆస్తులు, అప్పుల వివరాలను అఫిడవిట్ లో చూపించారు. దీని ప్రకారం బాలకృష్ణ ఆస్తుల విలువ రూ.81.63 కోట్లు కాగా, ఆయన భార్య వసుంధర ఆస్తుల విలువ రూ.140 కోట్ల 38 లక్షల 83 వేలుగా ఉంది. ఆయన కుమారుడు మోక్షజ్ఞ ఆస్తుల విలువ రూ.58 కోట్ల 63 లక్షల 66 వేలుగా ఉంది. అటు, అప్పులకు సంబంధించి బాలకృష్ణకు రూ.9 కోట్లు 9 లక్షల 22 వేలు అప్పు ఉన్నట్లు అఫిడవిట్ లో పేర్కొన్నారు. ఆయన భార్య వసుంధర అప్పులు రూ.3 కోట్ల 83 లక్షల 89 వేలుగా చూపించారు. బాలకృష్ణ నామినేషన్ కు ముందు ఆయన సతీమణి వసుందర దేవితో కలిసి సెంటిమెంట్ గా ఉన్న సుగురు ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తన కారులో ఆర్వో కార్యాలయానికి చేరుకుని మధ్యాహ్నం 12:30 గంటలకు నామినేషన్ వేశారు. నామినేషన్ అనంతరం బాలకృష్ణ బయటకు రాగా నాయకులు ఆయన్ని పైకెత్తుకొని జై బాలయ్య జై జై బాలయ్య అని నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఇక్కడ ఇప్పటికే రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలకృష్ణ మరోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టేందుకు సిద్ధమవుతున్నారు. చిత్తూరు జిల్లా కుప్పంలో టీడీపీ అధినేత చంద్రబాబు తరఫున ఆయన సతీమణి నారా భువనేశ్వరి నామినేషన్ వేశారు. స్థానిక ప్రసన్న వరదరాజ స్వామి ఆలయంలో నామినేషన్ పత్రాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులతో భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ సమర్పించారు. అటు, రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థిగా దగ్గుబాటి పురంధేశ్వరి నామినేషన్ దాఖలు చేశారు. అలాగే, కొండెపి టీడీపీ అభ్యర్థిగా డోలా బాలవీరాంజనేయ స్వామి, తాడేపల్లిగూడెం నుంచి బొలిశెట్టి శ్రీనివాస్ (జనసేన), యర్రగొండపాలెంలో గూడూరు ఎరిక్సన్ (టీడీపీ), కావలిలో కావ్య కృష్ణారెడ్డి (టీడీపీ), విజయవాడ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గ్దదె రామ్మోహన్ (టీడీపీ) తరఫున ఆయన సతీమణి అనూరాధ, గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం నుంచి తెనాలి శ్రావణ్ కుమార్ (టీడీపీ), మంగళగిరి నుంచి వైసీపీ అభ్యర్థి మురుగుడు లావణ్య నామినేషన్ పత్రాలు సమర్పించారు. అలాగే, పాలకొల్లులో టీడీపీ అభ్యర్థి నిమ్మల రామానాయుడు సైకిల్ పై వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. రాజమండ్రిలో కేందరమంత్రి వికె సింగ్ , బిజెపి, కూటమి నేతలు వెంటరాగా పురంధేశ్వరి నామినేశన్ దాఖలు చేశారు.


## తిరుమలలో సాలకట్ల వసంతోత్సవాలు

**పలు ఆర్జిత సేవలు రద్దచేసిన టిటిడి**

**తిరుమల,ఏప్రిల్19(పీపుల్స్ మోటివేషన్):**

తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 21 నుంచి 23వ తేదీ వరకు మూడు రోజులపాటు పలు సేవలను టీటీడీరద్దు చేసింది. సాలకట్ల వసంతోత్సవాల సందర్భంగా కల్యాణోత్సవం , ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను రద్దు చేసినట్లు ప్రకటించింది. ఏప్రిల్ 21న ఉదయం శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్ప స్వామివారు నాలుగు మాడవీధులలో ఊరేగి వసంత మండపంలో నిర్వహించే వసంతోత్సవ వేడుకల్లో పాల్గొంటారని వివరించారు. రెండవ రోజు స్వామివారు బంగారు రథం అధిరోహణ, 23న మలయప్పస్వామివారితో పాటుగా సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొంటారని వెల్లడించారు. వసంతోత్సవంలో సుగంధ పుష్పాలను స్వామికి సమర్పించటమే కాక వివిధ ఫలాలను కూడా నివేదించడం ప్రధాన ప్రక్రియని తెలిపారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation




## శర్వానంద్ మనమే..మూవీ టీజర్ విడుదల

టాలీవుడ్‌లో ఉన్న మోస్ట్ ప్రామిసింగ్ నటులలో శర్వానంద్ ఒకడు. ఫీల్ గుడ్ జానర్ సినిమాలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక ఎక్కువగా ఫ్యామిలీ సెంటిమెంట్ సినిమాలతో అలరించే శర్వా.. చివరగా 'ఒకే ఒక జీవితం' అనే సినిమాతో మంచి విజయం అందుకున్నాడు. ఇక శర్వా ప్రస్తుతం శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో మనమే అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ మూవీలో కృతిశెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే టైటిల్ గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మూవీ నుంచి చిత్రయూనిట్ టీజర్ విడుదల చేసింది. ఈ టీజర్ గమనిస్తే.. లండన్ బ్యాక్ డ్రాప్‌లో రానున్నట్లు తెలుస్తుంది. అనుకోకుండా హీరో, హీరోయిన్ లైఫ్ లోకి ఒక బాబు వస్తే ఏం జరుగుతుంది? ఇంతకీ బాబుకు హీరోకు ఏదైన సంబంధం ఉందా? బాబు ప్లాష్ బ్యాక్ ఏంటి అనే స్టోరీతో ఈ టీజర్ సాగింది. ఇక టీజర్‌ను చూస్తుంటే డిఫెరెంట్ లవ్ స్టోరీ ను శ్రీరామ్ ఆదిత్య చూపించబోతున్నట్లు తెలుస్తోంది. పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కిస్తోన్న ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే మేకర్స్ ప్రకటించనున్నారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే టైటిల్ గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే, టీజర్ లో లండన్ బ్రిడ్జ్, థేమ్స్ నదిని కూడా ఇందులో చూడొచ్చు.క్లీన్ అండ్ ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్ టీజర్ చివరలో హీరోయిన్ కృతి శెట్టి పిల్లాడు ఏడుస్తుండు అంటూ హీరో మీద అరుస్తుంటే..ఇద్దరిలో ఒకరే ఏడవండి అంటూ శర్వా చెప్పే డైలాగ్ ఆకట్టుకుంటోంది.

## హార్రర్ కామెడీ జోనర్‌లో బాక్

పాపులర్ కోలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ సుందర్ సి స్వీయదర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా అరణ్మనై 4 హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రం తెలుగులో బాక్ టైటిల్‌తో విడుదల కానుంది. కాగా మేకర్స్ ఏప్రిల్ 26న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్టు ఇప్పటికే ప్రకటించినా.. విడుదల వాయిదా పడింది. ఈ మూవీ మే 3న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ కొత్త లుక్ షేర్ చేశారు. నయా లుక్‌లో చిరునవ్వుతో తమన్నా, షాకింగ్ లుక్‌లో రాశీఖన్నా, సుందర్ కనిపిస్తున్నారు. అరణ్మనై ఫ్రాంచైజీలో వస్తోన్న ఈ మూవీలో తమన్నా, రాశీఖన్నా ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ సుందర్ సి, తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్లను లాంఛ్ చేసి తెలుగు ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టారు. ఇటీవలే సుందర్ సీ, రాశీఖన్నా, తమన్నా, వెన్నెల కిశోర్,




శ్రీనివాసరెడ్డి పాత్రలతో డిజైన్ చేసిన పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తమన్నా శివాని లుక్‌లో.. సంప్రదాయ చీరకట్టులో చేతిలో హారతి పట్టుకొని కనిపిస్తోంది. సుందర్ సి అరణ్మనై 4లో శివశంకర్‌గా కనిపించబోతున్నాడు. బాక్ స్పైన్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఆద్యంతం సినిమా సాగనున్నట్టు ఇప్పటివరకు లాంఛ్ చేసిన పోస్టర్లు చెబుతున్నాయి. ఈ మూవీలో వెన్నెల కిశోర్, శ్రీనివాసరెడ్డి, ఢిల్లీ గణెళిశ్, కోవై సరళ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. హిప్ హాప్ తమిర్ఝా మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఇప్పటికే లాంఛ్ చేసిన అరణ్మనై 4 ఫస్ట్ లుక్ పోస్టర్‌లో.. తల్లి తన కుమారుడు, కూతురును ఓ ఇంట్లోకి తీసుకెళ్తున్న లుక్ సినిమాపై అంచనాలు పెంచుతోంది.



## పాడవాటి జుట్టు.. గడ్డంతో మహేశ్ బాబు

### టీమ్‌తో దుబాయ్ నుంచి తిరిగి వచ్చిన జక్కన్న

పొడవాటి జుట్టు, గడ్డంతో.. సూపర్ స్టార్ మహేష్ బాబు లేటెస్ట్ లుక్ చూసిన ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేవంటే నమ్మాలి. 'గుంటూరు కారం' తర్వాత మహేష్ బాబు చేస్తున్న సినిమా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళితో ఉండబోతోన్న విషయం తెలిసిందే. ఎంబి29గా తెరకెక్కనున్న ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల నిమిత్తం దుబాయ్ వెళ్లిన టీమ్.. తిరిగి హైదరాబాద్ చేరుకుంది. దీనికి సంబంధించిన వీడియోలో మహేష్ బాబు లుక్ వైరలవుతోంది. పొడవాటి జుట్టు, గడ్డంతో.. సూపర్ స్టార్ మహేష్ బాబు లేటెస్ట్ లుక్ చూసిన ఫ్యాన్స్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మహేష్ బాబు చేస్తున్న సినిమా దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళితో ఉండబోతోన్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ ఎంబిగా గా తెరకెక్కనున్న ఈ సినిమాకు సంబంధించి టీమ్ కసరత్తులు మొదలయ్యాయి. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులను టీమ్ వేగవంతం చేసింది. ఈ ప్రీ ప్రొడక్షన్ పనుల నిమిత్తం రీసెంట్‌గా టీమ్ దుబాయ్ వెళ్లిన విషయం తెలిసిందే. ఆ పనులను ముగించుకుని ప్రస్తుతం టీమ్ అంతా హైదరాబాద్ వచ్చేశారు. దీనికి సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ వీడియోలో మహేష్ బాబుని చూసిన వారంతా.. 'ఏమున్నాడ్రా బాబు' అని, మరీ ముఖ్యంగా మహేష్ బాబు ఫ్యాన్స్ అయితే పండగ చేసుకుంటున్నారు.అంతేకాదు.. మహేష్ బాబు, రాజమౌళి ఈ వీడియోలో పక్కపక్కనే కనిపించడంతో.. త్వరలోనే సినిమాకు సంబంధించిన గుడ్ న్యూస్ వచ్చే అవకాశం ఉన్నట్లుగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. మహేష్ బాబు లుక్ టెస్ట్ నిమిత్తమే.. టీమ్ దుబాయ్ వెళ్లినట్లుగా ఈ మధ్య వార్తలు వైరల్ అయ్యాయి. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే రెండు మూడు టైటిల్స్ ప్రచారంలో ఉన్నాయి. ప్రస్తుతానికైతే ఈ సినిమా ఓపెనింగ్ ఎప్పుడవుతుందా? అని అంతా వేచి చూస్తున్నారు. అతిత్వరలోనే.. ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ వచ్చే అవకాశం ఉంది.



## హాట్ బ్యూటీ సన్నీ లియోన్..మందిర

బాలీవుడ్ హాట్ బ్యూటీ సన్నీ లియోన్‌కు టాలీవుడ్‌లో కూడా మంచి ఫాలోయింగ్ ఉంది. ఎప్పుడు తనదైన ఫోటో షూట్స్‌తోషేక్ చేసే పనిలో ఉంటుంది. అపుడప్పుడు కుర్రాళ్లను షాక్ కు గురి చేసేలా చేస్తోంది. అంతేకాకుండా..సన్నీ లియోన్ హిందీ,తెలుగు,తమిళ, మలయాళ,కన్నడ భాషల్లో మూవీస్, షోస్, ఐటెం సాంగ్స్ చేస్తూ బిజీగా ఉంది. తెలుగులో మంచు మనోజ్ కరెంట్ తీగ, రాజశేఖర్ గరుడవేగా, మంచు విష్ణు జిన్నా మూవీస్‌లో నటించింది. ఇదిలా ఉంటే..ప్రస్తుతం సన్నీ లియోన్ తెలుగులో ఓ సినిమా చేస్తోంది.తాజాగా ఈ సినిమాకి సంబంధించిన టైటిల్,ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు.ఈ మూవీకి 'మందిర'అనే టైటిల్ ఫిక్స్ చేశారు. ఇక పోస్టర్ విషయానికి వస్తే..తలపై కిరీటం ధరించి రాజుల కాలం వస్త్రాధారణలో మహారాణిగా సన్నీలియోన్ లుక్ ఆకట్టుకుంటోంది. అయితే సన్నీ మాత్రం నెగెటివ్ షేడ్ రోల్‌లో కనిపించబోతున్నట్లు పోస్టర్ చూస్తుంటే అర్ధమవుతోంది. ఈ సినిమాకు ఆర్ యువన్ దర్శకత్వం వహిస్తున్నాడు. మందిర సినిమా విషయానికి వస్తే..సన్నీ లియోన్ ప్రధాన పాత్రలో తమిళంలో 2022లో రిలీజైన ఓ మై ఘోస్ట్‌కు డబ్ వెర్షన్‌గా మందిర తెలుగులో రిలీజ్ కాబోతున్నట్లు సమాచారం. హారర్ కామెడీ కథాంశంతో తెరకెక్కిన ఈ మూవీ ఆడియన్స్ నుంచి డిజాస్టర్ టాక్ మూటగట్టుకున్నది. మొదట పోర్న్‌స్టార్‌గా కెరియర్‌ను స్టార్ట్ చేసిన సన్నీలియోన్..నటిగా బాలీవుడ్‌లో జిస్మ్ 2మూవీతో అడుగుపెట్టి తనకంటూ ఓ ప్రత్యేకత సంపాదించుకుంది. నటిగా, హాట్ స్టార్ గా ఎంతో మంది ఫ్యాన్స్ ను తన చుట్టూ ముడేసుకున్న సన్నీ లియోన్..ప్రస్తుతం సౌత్ సినిమాల్లో కూడా ఫుల్ బిజీ అయిపోయే రోజులు వస్తున్నాయి.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com